నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 26-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 343 | పేజీలు: 4 | వెల: రూ.1/-

పద్మ అవార్డులు ప్రకటించిన కేంద్రం

- బ్రెజిల్ వేదాంతగురు జోనస్ మాశెట్టికి పద్మశ్రీ
- పారాలింపియన్ గోల్డ్ మెడల్ విన్నర్ హర్వీందర్‌ను వరించిన పద్మ
- నేపాల్ జానపద గాయకుడు బేరు సింగ్ చౌహాన్‌కు పద్మశ్రీ

న్యూఢిల్లీ,జనవరి25,(నిజం చెపుతాం) గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డులను అందిస్తారు. కేంద్ర ప్రభుత్వం 139 మందికి పద్మ పురస్కారాలు ప్రకటించింది. ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ వచ్చాయి. టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్‌ను పద్మశ్రీ వరించింది.

ప్రధాన పుణ్యక్షేత్రాలు ఉన్న నగరాల్లో మద్యం బంద్

- కీలక నిర్ణయం తీసుకున్న మధ్యప్రదేశ్ ప్రభుత్వం
- ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందన్న సీఎం మోహన్ యాదవ్

మధ్యప్రదేశ్,జనవరి25,(నిజం చెపుతాం) మధ్యప్రదేశ్ లోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రధాన పుణ్యక్షేత్రాలు ఉన్న 17 నగరాల్లో మద్యం దుకాణాలను మూసివేస్తున్నట్టు ప్రకటించింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడించారు. ప్రధాన పుణ్యక్షేత్రాలు ఉన్న నగరాల్లో మద్యం షాపులను పూర్తిగా మూసివేస్తున్నామని చెప్పారు.

పాకిస్థాన్ జైల్లో ప్రాణాలు కోల్పోయిన భారత మత్స్యకారుడు

- ఓ కేసులో కరాచీ జైల్లో శిక్షను అనుభవించిన మత్స్యకారుడు
- శిక్షా కాలం పూర్తయినప్పటికీ విడుదలలో జాప్యం
- మత్స్యకారుడి మృతిపై భారత్‌కు సమాచారం

జనవరి25,(నిజం చెపుతాం) పాకిస్థాన్ జైల్లో ఓ భారత మత్స్యకారుడు ప్రాణాలు కోల్పోయాడు. వాస్తవానికి అతని శిక్షాకాలం పూర్తయింది. కానీ విడుదలలో జాప్యం కారణంగా పాక్ జైల్లోనే కన్నుమూశాడు. దాయాది పాకిస్థాన్ కస్టడీలో భారత మత్స్యకారుడు మృతి చెందడం గత రెండేళ్లలో ఇది ఎనిమిదోసారి.

ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి
- రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందన్న ద్రౌపది ముర్ము
- ఇది దేశం మొత్తం గర్వించదగ్గ సందర్భమని వ్యాఖ్య
- భారత్ అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా ఎదగడం గర్వకారణమన్న రాష్ట్రపతి

న్యూఢిల్లీ,జనవరి25,(నిజం చెపుతాం) గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకమని అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందని, ఇది దేశం మొత్తం గర్వించదగ్గ సందర్భమని రాష్ట్రపతి పేర్కొన్నారు. భరతమాత విముక్తి కోసం త్యాగం చేసిన వారిని స్మరించుకోవాలన్నారు. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకున్నామని, వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను మార్చుకున్నామని, ఈ ఏడాది కొత్త చట్టాలను రూపొందించి అమల్లోకి తెచ్చామని రాష్ట్రపతి తెలిపారు.

వివిధ పథకాలకు, హైదరాబాద్ అభివృద్ధికి నిధులివ్వండి

గ్రేటర్ హైదరాబాద్‌లో చేపట్టబోయే అభివృద్ధి పనులకు రూ.55,652 కోట్ల ఆర్థిక సాయం చేయాలి

హైదరాబాద్,జనవరి25,(నిజం చెపుతాం) తెలంగాణలో వివిధ కేంద్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, వీటికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. గ్రేటర్ హైదరాబాద్‌లో చేపట్టబోయే అభివృద్ధి పనులకు రూ.55,652 కోట్ల ఆర్థిక సాయం చేయాలని కోరారు.

- గ్రేటర్ హైదరాబాద్‌లో చేపట్టబోయే అభివృద్ధి పనులకు రూ.55 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి
- పీఎం ఆవాస్ యోజన కింద 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కోరిన సీఎం
- తెలంగాణలో అమలవుతున్న పథకాలను కేంద్రమంత్రికి వివరించిన సీఎం
- సీఎం రేవంత్ రెడ్డి

2

నాలుగు పథకాల ప్రారంభోత్సవం పండగలా జరపాలి

- పథకాల ప్రారంభోత్సవం పండగ వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు
- కొత్త పథకాల ప్రారంభంపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్
- నాలుగు పథకాలను పూర్తి స్థాయిలో అమలు
- ఒక్కో పథకానికి ఒక అధికారికి బాధ్యత- సీఎస్ శాంతి కుమారి

హైదరాబాద్,జనవరి25,(నిజం చెపుతాం) హైదరాబాద్ రాష్ట్రంలో నాలుగు ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవం పండగ వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు.ఎంపిక చేసిన గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభించాలని చెప్పారు. కొత్త పథకాల ప్రారంభంపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎంపిక చేసిన గ్రామాల్లో లబ్దిదారులకు నాలుగు పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు.గ్రామానికి మండల ప్రత్యేక అధికారిని ఇన్చార్జిగా నియమించాలని, ఒక్కో పథకానికి ఒక అధికారికి బాధ్యత అప్పగించాలని సీఎస్ తెలిపారు. రేషన్కార్డులకు తహసీల్దార్, ఇందిరమ్మ ఇళ్లకు ఎంపీడీవో నేతృత్వంలో బృందాలను నియమించాలని చెప్పారు.

బీజేపీలో చేరిన కరీంనగర్ మేయర్

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బండి సంజయ్
- బండి సంజయ్ కృషితోనే కరీంనగర్ అభివృద్ధి జరిగిందన్న మేయర్
- గంగుల కమలాకర్ ఆర్థిక పరిస్థితి అప్పుడేమిటి? ఇప్పుడేమిటి? అని నిలదీత

కరీంనగర్జనవరి25,(నిజం చెపుతాం) కరీంనగర్ మేయర్ సునీల్ రావు కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. సునీల్ రావుకు బండి సంజయ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన అనంతరం మేయర్ సునీల్ రావు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌పై సంచలన ఆరోపణలు చేశారు. గంగుల కమలాకర్ టీడీపీ నుంచి వచ్చారని, ఆయన ఆర్థిక పరిస్థితి అప్పుడేమిటి? ఇప్పుడేమిటి? అని ప్రశ్నించారు. టెండర్ల తర్వాత కమిషన్ ముడితే చాలు ఆ తర్వాత గంగుల కనిపించరని ఆరోపించారు. ఆ పనుల గురించి కూడా ఎవరూ పట్టించుకోరని విమర్శించారు. కరీంనగర్‌లో ప్రతి కుంభకోణం వెనుక ఆయన పాత్ర ఉందన్నారు. బండి సంజయ్ కృషితోనే కరీంనగర్ అభివృద్ధి జరిగిందన్నారు.గంగుల కమలాకర్ కరీంనగర్ అభివృద్ధిని ఏనాడూ పట్టించుకోలేదన్నారు. డ్రైనేజీ నీళ్లు మళ్లించకుండా మానేరు రివర్ ఫ్రంట్ పేరిట నిధులు వృథా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ పట్టణ అభివృద్ధి ఆగిపోవద్దనే ఉద్దేశంతో తాను ఇన్నాళ్లు మౌనంగా ఉన్నానని వెల్లడించారు.చెక్ డ్యాంలు, రోడ్ల కాంట్రాక్టర్లంతా గంగుల కమలాకర్ బినామీలేనని... అందుకే అవి త్వరగా కొట్టుకుపోయాయని ఆరోపించారు. తనకు మేయర్ పదవి రాకుండా గంగుల కమలాకర్ అప్పుడే అడ్డుపడ్డారని ధ్వజమెత్తారు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సోదరి కన్నుమూత

హైదరాబాద్,జనవరి25,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) సోదరి చీటి సకలమ్మ గత రాత్రి మృతి చెందారు. ఆమె వయసు 82 సంవత్సరాలు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో గత రాత్రి తుదిశ్వాస విడిచారు. కేసీఆర్‌కు సకలమ్మ ఐదో సోదరి. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని పెదిర ఆమె స్వగ్రామం. ఆమె భర్త హన్మంతరావు కొన్నేళ్ల క్రితమే మృతి చెందారు.

రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి

- రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్‌కు రాజీనామా లేఖను సమర్పించిన విజయసాయిరెడ్డి
- స్పీకర్ ఫార్మాట్లో రాజీనామా లేఖ అందజేత
- మూడేళ్ల ముందుగానే రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి

2

సీతక్కతో ఎలాంటి విభేదాలు లేవు

- అభివృద్ధిలో ఇద్దరం భాగస్వాములమవుతామన్న మంత్రి
- ఇద్దరం ఎక్కువగా కలుసుకోవడం కష్టమేనన్న సురేఖ

హైదరాబాద్,జనవరి25,(నిజం చెపుతాం) సహచర మంత్రి సీతక్కతో ఎలాంటి విభేదాలు లేవని, తాము సమ్మక్క సారక్కల్లా కలిసిమెలిసి ఉంటామని తెలంగాణ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఇరువురు మంత్రులు నిన్న ఒకే వేదిక పైకి వచ్చారు. ములుగు జిల్లా మల్లంపల్లి మండల కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. ఈ సమయంలో తమ మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని తిప్పికొట్టారు.

నాలుగు పథకాల ప్రారంభోత్సవం పండగలా జరపాలి: సీఎస్ శాంతి కుమారి

హైదరాబాద్ రాష్ట్రంలో నాలుగు ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవం పండగ వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు.ఎంపిక చేసిన గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభించాలని చెప్పారు. కొత్త పథకాల ప్రారంభంపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎంపిక చేసిన గ్రామాల్లో లబ్దిదారులకు నాలుగు పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు.గ్రామానికి మండల ప్రత్యేక అధికారిని ఇన్చార్జిగా నియమించాలనిఒక్కో పథకానికి ఒక అధికారికి బాధ్యత అప్పగించాలని సీఎస్ తెలిపారు. రేషన్కార్డులకు తహసీల్దార్, ఇందిరమ్మ ఇళ్లకు ఎంపీడీవో నేతృత్వంలో బృందాలను నియమించాలని చెప్పారు. రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఉపాధి హామీ పథకం ఏపీవో బృందం పర్యవేక్షించాలని సీఎస్ తెలిపారు లబ్దిదారుల జాబితాను కలెక్టర్లు క్షుణ్ణంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రారంభోత్సవ సభలకు అర్హులైన లబ్దిదారులందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ పథకానికి సంబంధించి లబ్దిదారుల జాబితాను గ్రామసభల్లో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు.

వివిధ పథకాలకు, హైదరాబాద్ అభివృద్ధికి నిధులివ్వండి

నిన్న హైదరాబాద్లోని ఓ హోటల్లో పీఎంఏవై(యూ) పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖలపై సంబంధిత అధికారులతో కేంద్రమంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... రాష్ట్రంలో 65 శాతం పట్టణ ప్రాంతమే అన్నారు. తెలంగాణను లక్ష కోట్ల రూపాయల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో కనెక్టివిటీ, ఈస్ట్ వెస్ట్ కారిడార్, రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్లు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, సరస్సుల పునరుజ్జీవం, నీటి ఎద్దడి నివారణ, భూభారతి చట్టం, మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ ప్లాన్ 2050, బిల్డ్ నౌ, టౌన్షిప్ గ్రోత్ సెంటర్లు, ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టుల గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.దేశ పట్టణ జనాభాలో 8 శాతం తెలంగాణలో ఉన్నారని, పీఎం ఆవాస్ (అర్బన్) యోజన కింద 20 లక్షల ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్లో మెట్రో కనెక్టివిటీ తక్కువగా ఉందన్నారు. అందుకే మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని, వీటిలో ఐదింటికి డీపీఆర్లు పూర్తైనట్లు చెప్పారు. వీటి నిర్మాణానికి రూ.24,269 కోట్లు అందించాలని కోరారు.మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. ఇందుకోసం రూ.10,000 కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కోసం రూ.4,170 కోట్ల ఆర్థిక సాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలవుతున్న వివిధ కేంద్ర పథకాల ప్రగతిని కేంద్రమంత్రికి వివరించారు.

అర్హత కలిగిన వారి ప్రభుత్వ పథకాలు ఇవ్వాలి

- వచ్చ తండా బిజెపి బూత్ అధ్యక్షులు వాకుండోత్ హతీరాం

సంస్థాన్ నారాయణపురం,జనవరి25,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం అర్హత కలిగిన పేద వారందరికీ ప్రభుత్వ పథకాలు వచ్చ తండా బిజెపి బూత్ అధ్యక్షులు వాకుండోత్ హతీరాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాల మంజూరు పాల్దర్శకంగా మంజూరు చేయలేదని లేదని నేడు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రజా పాలన గ్రామసభల ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల పథకాలతో ప్రజల కలను నెరవేర్చనున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- విపక్షాల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు

- నారయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రా రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,జనవరి25,(నిజం చెపుతాం): ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు రేషన్ కార్డు కూడా ఇవ్వని గత ప్రభుత్వం నేడు ఓర్వలేక ప్రజలను పట్టిస్తున్నారు.ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని తెలిపారు.6 ఆరు గ్యారంటీలతో ప్రజల కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధి చేస్తుందని ప్రతిపక్షాలు ప్రజలని అయోమయానికి గురిచేసి తప్పు దోవ పట్టిస్తున్నారని ప్రజలను వీటిని నమ్మొద్దని తెలియజేశారు.ప్రతిపక్షాలు ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని ప్రతిపక్ష నాయకుల చర్యలను ఖండించారు.

నేను ఉపాధ్యాయుల కోసమే పని చేస్తున్నాను నన్ను గెలిపించండి: ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి..

మునుగోడు జనవరి 25 (నిజం న్యూస్): మునుగోడు మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి గారి పర్యటన. ఖమ్మం -వరంగల్- నల్లగొండ ఉపాధ్యయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారు మునుగోడు మండలంలోని ఉన్నత పాఠశాల కొంపెల్లి, ఉన్నత పాఠశాల పలివెల మరియు మహాత్మ జ్యోతిరావు బాలుర పాఠశాల బోడంగిపర్తి పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కొంపల్లి పాఠశాలలో స్కూల్ అసెంబ్లీకి హాజరై విద్యార్థులతో ముచ్చటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంపల్లి లో పాఠశాల వాతావరణం చాలా బాగా ఉందని, నా నియోజకవర్గ నిధుల నుండి 23 లక్షలతో తరగతి గదుల నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆగది త్వరలోనే ప్రారంభోత్సవం చేసి విద్యార్థులు ఉపయోగించుకునే విధంగా చూస్తామని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని అన్ని రంగాల్లో ఎదగాలని భవిష్యత్తులో మంచి స్థితిలోకి రావాలంటే సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులు కష్టపడి చదవాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల యొక్క పెండింగ్ బిల్లులు వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని, పెండింగ్ డి.ఎ ల కూడా వెంటనే మంజూరు చేయాలని, సి.పి.ఎస్ ను రద్దు చేసి ఓ.పి.ఎస్ అమలు చేయాలని వారు అన్నారు. అదే విధంగా రెండవసారి కూడా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నేను బరిలో ఉన్నానని మొదటిసారి లాగానే రెండవసారి కూడా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నన్ను గెలిపించాలని నన్ను గెలిపిస్తే ఉపాధ్యాయ రంగానికి నేను ఉపయోగపడతానని ఎలాంటి వ్యాపకాలు లేకుండా ఉపాధ్యాయుల కోసమే నేను పని చేస్తున్నానని అందుకే నన్ను గెలిపించాలని వారు ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఉన్నత పాఠశాల పలివెలను కూడా వారు సందర్శించి ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లోని మంచిగా బోధించే ఉపాధ్యాయులు ఉంటారని నేను కూడా ఆ విధంగానే చదువుకొని మీ ముందు ఉన్నానని పదవ తరగతి విద్యార్థులు మంచిగా చదువుకొని పలివెల పేరు నిలబెట్టాలని వారు కోరారు. ఉన్నత పాఠశాల మునుగోడు కూడా సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడడం జరిగింది. శాసనమండలిలో విద్యారంగంపై నేను ప్రస్తావించిన అంశాలను ఒక పుస్తకా రూపంలో కూడా ఉంచడం జరిగిందని, ఆ పుస్తకాన్ని అందరూ చదవాలని వారు పాధ్యాయులు కోరారు. నేను ఐదు సంవత్సరాల కాలం నుండి ఉపాధ్యాయుల పక్షంగానే ఉన్నానని నికరంగా నిజాయితీగా ఉపాధ్యాయ సమస్యల కొరకు శాసనమండలిలో బయట మద్దతుగా ఉంటున్నానని అందుకే మరోసారి నా అభ్యర్థిత్వాన్ని గుర్తించి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఉపాధ్యాయులను కోరారు.ఓటు వేయాలని కోరారు. అదేవిధంగా బోడంగిపర్తి లోని మహాత్మ జ్యోతిరావు పూలే

పాఠశాలను సందర్శించి గురుకుల పాఠశాల యొక్క కాల నిర్ణయ పట్టిక మార్చాలని, 010 పద్దు కింద వేతనాలు ఇవ్వాలని, హెల్త్ కార్డు కూడా మంజూరు చేసి, ప్రతి రెసిడెన్షియల్ స్కూలుకు రెండు డిప్యూటీ వార్డెన్ పోస్టులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ గారి వెంట జిల్లా కార్యదర్శి గేర నరసింహ మునుగోడు మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి రాములు పెరిక నరసింహ ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేయాలి

- కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 25(నిజం చెపుతాం)కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అభయహస్తం పేరుతో ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలతో పాటు,ఇండ్లు,ఇళ్ల స్థలాలు,ప్రభుత్వ భూముల పంపిణీ,దళిత వాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు లాంటి అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్న ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారం స్థానిక కెవిపిఎస్ జిల్లా కార్యాలయం, భువనగిరిలో కుల వివక్షవ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి కొండమడుగు నర్సింహ పాల్గొని మాట్లాడుతూ...అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్నా ఎస్సీ సంక్షేమం కోసం ఉన్న ఎస్సీ కార్పొరేషన్ కు ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడం చాలా దారుణమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూటికి 18శాతం పైగా దళితులు ఉంటే వారి సంక్షేమం గురించి పట్టించుకోవడంలేదని ఆవేదన వెలిబుచ్చారు. నేటికీ దళితులు విద్య, వైద్యం,ఉపాధికి,దళిత వాడల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని అన్నారు. పాలకులు మారుతున్నారు తప్ప దళితుల బతుకుల్లో మార్పులు మాత్రం రావడంలేదని తెలిపారు. నేటికీ అనేక రకాలైన వివక్ష రూపాలు ఎదుర్కొంటున్నారని , కులాంతర వివాహాలు చేసుకుంటే హత్యల గురవుతున్నారని అన్నారు. కులాంతర వివాహేతుల సంక్షేమం కోసం ఆర్థిక సహాయం అందిస్తామన్న ఈ ప్రభుత్వాలు వందల మంది ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకుంటే నేటికీ వారికి సహాయం అందిస్తలేరని ఇప్పటికైనా వారికి రావలసిన ఆర్థిక సహాయం వెంటనే విడుదల చేయాలని, వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేసినారు.వీటి అమలు కోసం రానున్న కాలంలో దళితులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ పిలుపునిచ్చారు.ఇంకా ఈ సమావేశంలో జిల్లా మాజీ కార్యదర్శి

సిరుపంగి స్వామి, కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ పాల్గొని మాట్లాడగా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గ్యార అశోక్,అబ్దుల్లాపురం వెంకటేష్,వడ్డేపల్లి యాదగిరి,జిల్లా సహాయ కార్యదర్శి పాపగళ్ళ లింగస్వామి,జిల్లా కమిటీ సభ్యులు మంద కిరణ్, కొంపెల్లి గంగయ్య,ఎటెల్లి నర్సింహ,కొంపెల్లి అనిల్, పోలపాక గణేష్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం..

- తాహసిల్దార్ అంజిరెడ్డి.

ఆలేరు జనవరి 25 (నిజం చెపుతాం)ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని,ఓటు విలువ తెలుసుకొని సరైన దిశలో ఓటు వినియోగించుకోవాలని ఆలేరు తహసీల్దార్ అంజిరెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎన్సిసి విభాగం మరియు తహసీల్దారు కార్యాలయం సంయుక్తంగా నిర్వహించిన జాతీయ ఓటరు దినోత్సవంలో తాసిల్దార్ అంజిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా,డబ్బులకు ప్రలోభ పడకుండా,కుల,మత,భాషాపరమైన ప్రభావాలకు లోను కాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని అన్నారు.ప్రతి ఓటు ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైనదని,ఓటు వేయడం ప్రతి పౌరుని బాధ్యత అని అన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని,కేంద్ర ప్రభుత్వం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రకటించిందని,ఓటు హక్కు వినియోగాన్ని ప్రతి

ఓటరు బాధ్యతగా స్వీకరించాలని తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ రహదారిపై ఎన్సీసీ క్యాడేట్లు ఓటు విలువ తెలుపుతూ ఓటరు అవగాహన ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు.అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల,ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్,నాయబ్

తహసీల్దార్ అశోక్,ప్రదీప్,ఆర్ ఐ పూర్ణ చందర్,సైదా,ఏలక్షన్ సిబ్బంది రాజేష్,కార్తీక్,తేజ,మల్లేష్,శ్రీకాంత్,హరి,బాలయ్య ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, పోరెడ్డి రంగయ్య,పసుపులేటి నరేంద్రస్వామి, పరమేశ్, సైదులు, సత్యనారాయణ,శంకర్ రెడ్డి,స్వర్ణలత, రోహిణి,రాధిక,శ్రీధర్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో రోడ్డు నెట్వర్క్ అభివృద్ధిలో ప్రమాదపు మూలమలుపులు లేకుండా భూమిని సేకరించాలి

- అభివృద్ధి చేసే రోడ్డు నెట్వర్క్ శాశ్వతంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి

- ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు

- మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో సర్వేనెంబర్ 10, 45, 78, 359 భూముల పరిశీలన

- నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల రక్షనే ప్రధానం

- రెవిన్యూ అధికారులతో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు జనవరి 25 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్మించే కొత్త రోడ్లలో ప్రమాదపు మూలమలుపులు లేకుండా చూడాలని, మూల మలుపుల వద్ద భూమి అవసరమైతే సేకరించాలని ప్రవీణాధికారులకు సూచించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో భద్రతతో కూడిన నాణ్యమైన రోడ్డు నెట్వర్క్ రూపొందించడానికి అవసరమైతే భూమిని సేకరించాలన్నారు... అనంతరం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డీవో ఎమ్మార్వో తో కలిసి ప్రభుత్వ భూములను పరిశీలించారు...మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ భూమి ప్రజా అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని, అందరి ప్రయోజనాలకు ఉపయోగపడే ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేసుకుంటూ వెళ్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను రికవరీ చేయాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఎమ్మార్వో నరేందర్ లను ఆదేశించారు... నియోజకవర్గ కేంద్రంలోని 78, 359 సర్వే నెంబర్లలో వున్న భూమిని రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు.... ఎంత ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది, ఎంత మిగిలి ఉంది, కబ్జాకు గురైన భూమిని రికవరీ చేసి ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ శాఖల భవనాల నిర్మాణాలన్నీ ఒకే చోట ఉండేలా నిర్మించుకోవడానికి ప్రభుత్వ భూమి అవసరం అన్నారు.. అనంతరం సర్వేనెంబర్ 359 ని పరిశీలించి కబ్జా అయిన భూమిని రికవరీ చేయాలని

ఆర్డీవో ని ఆదేశించారు... ఈ సర్వే నెంబర్ లలో ఉన్న భూములపై సర్వే చేయించి కబ్జాకు గురైన వాటిని రికవరీ చేస్తూనే ఉన్నవాటిని హద్దులు నిర్ణయించి వాటిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీదేవి, ఎమ్మార్వో నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పాల్వాయి జితేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

సిపిఎం రాష్ట్ర మహాసభకు ప్రతినిధిగా ఎన్నికైన : ఎంఏ ఇక్బాల్

ఆలేరు జనవరి 25 (నిజం చెపుతాం) జనవరి 25వ తేదీ నుండి సంగారెడ్డిలో జరుగు సిపిఎం రాష్ట్ర మహాసభలకు ప్రతినిధిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కు చెందిన సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డిలో జనవరి 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరుగుతున్న రాష్ట్ర మహాసభలకు ప్రతినిధిగా ఎన్నుకోవడం గొప్ప అనుభూతనీ,సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా రాష్ట్రంలో కార్మికులు కర్షకులు పేదల సమస్యలపై చర్చలు చేసి భవిష్యత్తులో బలమైన ప్రజా ఉద్యమాలకు నాంది అవుతుందని అన్నారు.

శ్రీ మార్కండేశ్వర దేవస్థానం జాతరకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆహ్వానం

సంస్థాన్ నారాయణపురం,జనవరి25,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర దేవాలయం 26వ వార్షికోత్సవాలు ఫిబ్రవరి 2 రెండు నుండి 5వ ఐదో తేదీ వరకు జరగనున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలసి ఆహ్వానించిన మార్కండేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేలు,మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి,మునగాల రమణారెడ్డి.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఉపాధ్యక్షుడు చెరిపల్లి లక్ష్మయ్య,సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి కర్నాటి నవీన్ కుమార్,కార్యవర్గ సభ్యులు దోర్నాల అంజయ్య,గంజి రాములు,మాకం రామకృష్ణ సూరపల్లి రములు,తదితరులు,పాల్గొన్నారు

సాగునీటి కోసం..కళ్లకు గంతలు కట్టుకొని రైతుల నిరసన

రాజపేట,జనవరి25(నిజంచెపుతాం)రాజపేట మండల కేంద్రం గాంధీ చౌరస్తా వద్ద రైతులు సాగునీటి కోసం శనివారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. రాజపేట మండలానికి సాగునీరు అందించాలని నినాదాలు చేశారు. గత వారం రోజులుగా మల్లన్న సాగర్ 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలంలోని గొలుసుకట్టు చెరువులు నింపాలని, రైతులు జేఏసీగా ఏర్పడి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వారం రోజులుగా సాగునీటి కోసం నిరసన కార్యక్రమం చేపడుతున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, సాగునీటిని అందించి పంటలు కాపాడకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సాగునీటి సాధన జేఏసీ మండల కన్వీనర్ ఎర్ర గోకుల జశ్వంత్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, చిగుళ్ల వీరయ్య, నాగపురి పుల్లయ్య, సీతారాములు, వెంకటేశం, కృష్ణ, నరసయ్య, రాజనర్సు మరియు రైతులు పాల్గొన్నారు.

ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం

సంస్థాన్ నారాయణపురం,జనవరి25,(నిజం చెపుతాం):న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్ ఇండియా వారు పుట్టపాక గ్రామంలోని ఆర్ బి బాలసుబ్రహ్మణ్యం,మాధవి దంపతులను ఆహ్వానిచ్చారు.ఈ కార్యక్రమానికి భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ విచ్చేయుచున్నారు.తెలంగాణ రాష్ట్రం నుండి నలుగురికి ఈ ఆహ్వానం లభించింది.పుట్టపాక గ్రామం నుండి ఆహ్వానం అందినందిన వారికి యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సామల భాస్కర్,తెలంగాణ రాష్ట్ర మహిళా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు శ్రీమతి సామల విజయలక్ష్మి,యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీమతి గజం పుష్పలత,లు అభినందనలు,తెలియజేశారు

గీత కార్మికుల సంక్షేమానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సేవలు అభినందనీయం

- ఎక్సైజ్ జిల్లా సూపరిండెంట్ సెగ్గెమ్ సైదులు

- గౌడ సంఘం అధ్యక్షులు గాజుల బాలరాజు గౌడ్

మోటకొండూరు: జనవరి 25(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మిక కుటుంబాలలో అత్యంత దుర్భరమైన జీవితాలు గడుపుతున్న గీత కార్మిక కుటుంబాలకు తమ సంస్థ ద్వారా ఆర్థిక సహకారం అందించి చేయుత అందిస్తున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ సేవలు చాలా అభినందనీయమని యాదాద్రి భువనగిరి జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ సెగ్గెమ్ సైదులు,కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు అన్నారు.మోట కొండూరు మండల కేంద్రంలో గౌడ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు గాజుల బాలరాజు గౌడ్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాని కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ పిలుపు మేరకు గీత కార్మికులు సగం సంస్థ సగం డబ్బులు చెల్లించి గీత కార్మికులకు చేయించిన గ్రూప్ ఇన్సూరెన్స్ భీమ పథకానికి సంబంధించిన బాండులను వారి చేతుల మీదుగా గౌడ సంఘం సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...కౌండిన్య అసోసియేన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ వారు చేతి వృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లు గీత వృత్తి అని ఇట్టి వృత్తిలో గత్యంతరం లేక కల్లు గీత కార్మికులు తమ జీవనోపాధి కోసం పనిచేస్తున్నారని వృత్తి చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కిందపడి చాలా మంది గీత కార్మికులు మృతి చెందడం తాటి చెట్టు మీద నుండి పడి తీవ్ర గాయాలతో మంచానికే పరిమితం అవుతున్నారని దానివల్ల వారి కుటుంబాలు చాలా దీనవస్థలో ఉంటున్నాయని ప్రభుత్వాలు ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియాలో మంజూరైన సంవత్సరాల తరబడి నిధులు కేటాయించకపోవడంతో నిరీక్షించాల్సి వస్తుందని అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోస్ట్ ఆఫీస్ లో ప్రమాద గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను కల్లు గీత కార్మికులు ఉపయోగించుకొని వారి కుటుంబాలకు భద్రత భరోసా కల్పించేలా ప్రయత్నం చేయాలని కౌడిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ప్రతినిధి నాది గణేష్ చెప్పారు.ఆ ఉద్దేశం తోటి శనివారం రోజు మోటకొండూరు మండల కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోనే ప్రథమంగా గీత కార్మికులకు ఇన్సూరెన్స్ స్కీమును ప్రారంభిస్తున్నామని కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ బాధ్యుడు నాతి గణేష్,ఈ సందర్భంగా తెలియజేశారు. వారిని కల్లుగీత కార్మికుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు లోడే ఉప్పలయ్య,కార్యదర్శి వంగాల స్వామి,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగం,డైరెక్టర్లు గాదగాని నర్సింలు,రుద్రబోయిన మల్లేశ్,సభ్యులు లోడే మల్లేష్,లోడే యాదగిరి,తండా రాములు బొల్లెపల్లి సత్తయ్య,బోలగాని జహంగీర్,ఇస్తారి,గడ్డం జహంగీర్ గడ్డం శ్రీను రుద్రబోయిన బాల నరసయ్య. దూడల శ్రీనివాస్,గాజుల నాగరాజు,బోలగాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల నిర్మూలనతో మునుగోడు నియోజకవర్గంలో క్రైమ్ రేటు తగ్గింది

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డ

చౌటుప్పల్,జనవరి 25(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం గాంధీ పార్కులో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ,గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఏర్పాటు చేసిన ఆర్గానిక్ వస్తువులు,ఎద్దు గానుగ నూనె,వివిధ స్టాళ్లను,601 గాంధీ ప్రతిమలను మరియు ట్రినిటీ,కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థుల గాంధీ వేషధారణలను తిలకించి,100 చెరాఖాలను ప్రదర్శించిన ట్రినిటీ విద్యార్థినులతో కూర్చొని ఎమ్మెల్యే చరఖా తిప్పారు.ట్రినిటీ విద్యార్థులు ప్రదర్శించిన మల్కం మరియు విద్యార్థినుల కూచిపూడి నృత్యం,రోప్ విన్యాసాలను ఎమ్మెల్యే తిలకించి వారిని అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే ప్రతి నిమిషాన్నే సద్వినియోగం చేసుకోవాలని,తనకు ఆస్తులు అంతస్తులు ముఖ్యం కాదని ప్రజల బాగోగులే ముఖ్యమని అన్నారు.పేదలకు అన్యాయం చేసే అవనీతిపరాలను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ముఖ్యంగా చౌటుప్పల్ ప్రాంతంలో కంపెనీల ద్వారా కాలుష్యం ఎక్కువ ప్రజలు బాధపడుతున్నారని,ఈ విషయంపై స్థానిక నాయకులు రాజీ పడవద్దు అని తెలిపారు.తను ఏ పదవిని ఆశించకుండా పేద ప్రజలకు సేవ చేస్తూ పేద ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్నానని తెలిపారు.మంచి పనులు చేసే నాయకులు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ ఉంటారని,మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధిపరిచే బాధ్యత నాతోపాటు మీ అందరిపై కూడా ఉందన్నారు.తన రాజీనామాతో ఈ ప్రాంత ప్రజలకు మేలు జరిగిందని గుర్తు చేశారు. తాను ముఖ్యంగా రోజుకు 18 గంటలు పని చేస్తూ 24 గంటలు ప్రభుత్వ పాఠశాలల ప్రక్షాళన గురించి ఆలోచిస్తున్నారని, అయినా కూడా తనకు 24 గంటల సమయం సరిపోటం లేదన్నారు. మునుగోడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో సిద్దిపేట, సిరిసిల్ల,గజ్వేల్ మాదిరిగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని తెలిపారు. మునుగోడు నియోజకవర్గం లోని గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్మూలనలతో క్రైమ్ రేట్ తగ్గిందని,అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ సొమ్ము,పేదల ఆస్తుల జోలికి వెళ్లొద్దని సున్నితంగా హెచ్చరించారు. అనంతరం చౌటుప్పల్ పురపాలక సభ్యుల పదవీకాలం నేటితో ముగియనుండగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు అందరికీ ఎమ్మెల్యే వారి చేతుల మీదుగా శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి,తహసిల్దార్, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,మరియ కౌన్సిలర్లు,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ తాడూరి ప్రభాకర్ రెడ్డి,పబ్బు రాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీపీ కృష్ణారావు,గాంధారి ప్రభాకర్,మండల అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్య,మండల కార్యదర్శి ఉజ్జిని మంజుల,కోశాధికారి పోలోజు శ్రీలత, ఉపాధ్యక్షులు బొబ్బిళ్ళ సంధ్య,వనం మమత, రాజపేట శ్రీలత, ముటుకుల్లోజు నీరజ,పోలోజు జయశ్రీ,ఝాన్సీ రాణి, స్వప్న,సింగిరెడ్డి రజిత,సువర్ణ,లక్ష్మి, శారద,షామిలి,కీర్తన, అండాలు,విజయలక్ష్మి మరియు గాంధీ అభిమానులు, పర్యావరణ ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

పిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ ను పరామర్శించిన రాజగోపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 25(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఇటీవల సతివియోగం పొందిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారిని శనివారం రోజు మునుగోడు శాసనసభ్యులు మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్సీ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భువనగిరి పట్టణ పరిధిలోని మీనా నగర్ లోని వారి స్వగృహంలో పరామర్శించడం జరిగింది. అంతకుముందు వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన మృతి చెందిన పోత్నక్ రోజా గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. వారి కుమారులు కుటుంబ సభ్యులను పరామర్శించి మరియు క్షేమాలు తెలుసుకోవడం జరిగింది. ప్రమోద్ కుమార్ గారికి దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని వారి కుటుంబానికి మరి సతీమణి గారి మృతి తీరని లోటు అని ఎవరూ పూడ్చలేనిదని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం పార్టీ కుటుంబమంతా వారికి అండదండగా ఉంటామని అన్నారు అంతకుముందు ఉదయం ప్రమోద్ కుమార్ గారిని రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందెం సంజీవరెడ్డి పరామర్శించి రోజా గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, కౌన్సిలర్లు కైరం కొండ వెంకటేష్,వడిచెర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్,ఈరపాక నరసింహ,పడిగల రేణుకా ప్రదీప్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుర్పంగ చందు తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ ఎలక్టోరల్ అవార్డు అందుకున్న.. రాజశేఖర్

రాజపేట,జనవరి25 (నిజంచెపుతాం) రాజపేట తాసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న సుధాగాని రాజశేఖర్,ఎన్నికల విధి నిర్వహణలో కంప్యూటర్ ఆపరేటర్ గా అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు,ఉత్తమ ఎలక్టోరల్ అవార్డుకు ఎంపికయ్యారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతలను మరింత పెంచిందన్నారు.

పాల్వాయి జితేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

మునుగోడు జనవరి 25 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని శాసనసభ్యులు కోమటి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయం నందు నల్లగొండ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, పందుల భాస్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

నీతి ఆయోగ్ లో ఫైనాన్సియల్ ర్యాంకింగ్స్ లో ఏపీ, తెలంగాణ స్థానాలు ఽ-మైనస్ లో

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా):నీతి ఆయోగ్ ఫైనాన్సియల్ ర్యాంకింగ్స్ విడుదల చేసింది. 2023 – 24సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు సంభందించిన విషయాలను వెల్లడించింది. మొత్తం 18 రాష్ట్రాలకు నీతి అయోగ్ ఇచ్చిన ర్యాంకులలో భాగంగా, ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్(ఏడాది ఆర్థిక ఆరోగ్య న్ర్యాంకింగ్స్) లో తెలంగాణ(43.6స్కోర్) 8వ స్థానంలో నిలిచింది. తొలిస్థానం ఒడిశా(67.8)కు దక్కింది. అటు ఏపీ 17వ స్థానంలో నిలిచింది. మరో వైపు రెవెన్యూ మొబిలైజేషన్ లో మాత్రం 75.2 స్కోర్ తో రెండో స్థానంలో, అప్పుల సూచిలో 8వ స్థానంలో ఏపీ నిలిచిందని నీతి ఆయోగ్ పేర్కొంది.

స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోండి : విఆర్వో హేమలత,బుల్లెట్ లింగమయ్య

నిజం చెపుతాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర జనవరి 25 పెదపపూర్ మండలంలోని చాగల్లు గ్రామంలో గ్రామ విఆర్ఓ మరియు వాల్మీకి సేవాదళ్ పార్లమెంటు అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య వారి ఆధ్వర్యంలో చాగల్లు గ్రామంలో ఓటు హక్కు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పెద్దపప్పూరు మండల వ్యాప్తంగా1 ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని గ్రామాలలో అల్లర్లు గొడవలు సృష్టించకుండా అందరూ కలిసి మెలిచి ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమలో వీఆర్వో హేమలత, వాల్మీకి సేవాదళ్ బుల్లెట్ లింగమయ్య,గ్రామ సర్పంచ్ శంకరపుల్లన్న, వాల్మీకి సంఘం నాయకులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి గాదె మధుసూదన రెడ్డి

బాపట్ల (నిజం చెపుతాం)18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ,యువకులు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని భావి భవిష్యత్తుకు బాటలు వేయటానికి పాటుపడాలని భారతదేశ పౌరులమైన మనము ప్రజాస్వామ్యంపై ప్రగాఢ విశ్వాసం ప్రకటిస్తూ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల గోప్యతని కాపాడుతూ కులమత,జాతి,వర్గం,భాష వంటి ఒత్తిడులు ప్రలోభాలకు లోను కాకుండా ప్రతి ఎన్నికలలో మన ఓటు హక్కు వినియోగించుకోవాలి సమర్థవంతమైన ప్రజాస్వామ్యానికి ఓటుహక్కు ఒక విలువైన ఆయుధం, కావున 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి అని జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఒక ప్రకటనలో తెలియజేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త మరియు రాష్ట్ర కార్యదర్శి లిగాదె మధుసూదన రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు

రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి25 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పశు వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు ఈ శిబిరాన్ని సురేష్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ ఆఫీసర్ కే రాధాకృష్ణ మూర్తి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశువులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ తగిన నిధులు కేటాయిస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధికి చేయూత అందిస్తుందని,పశువుల ఆరోగ్యానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశుపోషనా ఖర్చులు తగ్గించడానికి పశుసంవర్ధన సేవలు పశుపోషకులందరికీ మరింత చేరువ చేసేందుకు జనవరి 31 వరకు అన్ని గ్రామాల్లోనూ పశు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే వచ్చే నెల నుండి పశు బీమా మళ్లీ మొదలు కాబోతుందని పశుపోషకులందరూ ఈ బీమాని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని భీమా చేయించుకున్న రైతులు పశువులు చెవికివేసే టోకెన్లు జాగ్రత్తగా ఉంచుకోవాలని అవి పోతే బీమా రాదని తెలియజేశారు.ఈ శిబిరంలో లేక దూడలకు పాముల మందు మరియు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు,తేలికపాటి శాస్త్ర చికిత్సలునిర్వహించి మందులు అందజేశారు,ముఖ్యంగా పశువుల్లో వచ్చే అనేక రకాల వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ క్యాంపులో డిప్యూటీ డైరెక్టర్వెంకటేశ్వరరావు,అనపర్తి ఏడి శ్రీనివాసరావు,బిక్కవోలు మండలం డాక్టర్ ప్రణీత్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు

విశాఖ హార్బర్ కు క్రూయిజ్ షిప్ నడవ నున్నట్లు వెల్లడి

- పోర్టు యాజమాన్యం కీలక ప్రకటన...

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (విశాఖపట్నం): ఆగస్టు 4 నుంచి 22 తేదీల మధ్య క్రూయిజ్ షిప్పుడపనున్నట్లు విశాఖ పోర్ట్ అధికారులు వెల్లడించారు. కార్డేలియా క్రూయిజ్ షిప్ పుదుచ్చేరి నుంచి చెన్నై మీదుగా విశాఖ కు రాక కోసం,కార్డేలియా క్రూయిజ్ షిప్ విశాఖపట్నం రాకకు ముహూర్తం ఫిక్స్ అయింది. విశాఖపట్నం పోర్టు నుంచి క్రూయిజ్ షిప్ రాకపోకలపై కీలక ప్రకటన వెలువడింది. విశాఖను అంతర్జాతీయ పర్యాటక యవనికపై నిలిపే క్రూయిజ్ టెర్మినల్ పూర్తి హంగులతో సిద్ధమైంది. కేంద్ర పర్యాటక శాఖ విడుదల చేసిన రూ.38.50 కోట్లు, విశాఖ పోర్టు ట్రస్ట్ రూ.57.55 కోట్లు మొత్తం రూ.96.05 కోట్లతో వైజాగ్ ఇంటర్నేషనల్ క్రూయిజ్ టెర్మినల్ (ఐసీటీ) నిర్మించారు. రెండువేల మందిని తీసుకెళ్లగల సామర్థ్యం గల క్రూయిజ్ లు నిలిపేందుకు వీలుగా ఈ టెర్మినల్ విశాఖ పోర్టులో సిద్ధం చేశారు.

ఈ టెర్మినల్‌లో కస్టమ్స్ అండ్ ఇమిగ్రేషన్ సేవా కౌంటర్లు, రిటైల్ అవుట్ లెట్లు, డ్యూటీ ఫ్రీ షాపులు, ఫుడ్ కోర్టులు, లాంజ్‌లు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో గత ఏడాది ఏప్రిల్ నెలలో ప్రపంచంలోని అతి పెద్ద లగ్జరీ క్రూయిజ్ షిఫ్ వచ్చి ఇక్కడ పర్యాటకులకు కనువిందు చేసింది. పూర్తి హంగులతో క్రూయిజ్ టెర్మినల్ సిద్ధమైన నేపథ్యంలో విశాఖపట్నం పోర్టు అథారిటీ కార్యదర్శి టి. వేణుగోపాల్ శుక్రవారం క్రూయిజ్ షిప్ సర్వీసులపై ప్రకటన విడుదల చేశారు. పోర్టు యాజమాన్యం కృషి ఫలించిందని తెలిపారు. కార్డేలియా క్రూయిజ్ షిప్ పుదుచ్చేరి నుంచి చెన్నై మీదుగా విశాఖపట్నం మధ్య ఆగస్టు 4 నుంచి 22 వరకు మూడు సర్వీసులు నడిపేందుకు సన్నాహాలు చేసుకుంటోందని వెల్లడించారు. జీఏసీ షిప్పింగ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ఈ సర్వీసుకు షిప్పింగ్ ఏజెంట్‌గా వ్యవహరిస్తోందని పోర్ట్ ఆధారిటి పేర్కొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు అధికారులు, సిబ్బంది చేత " ఓటర్ల ప్రతిజ్ఞ" చేయించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్

బాపట్ల (నిజం చెపుతాం)ప్రజాస్వామ్యం ద్వారా సంక్రమించిన ఓట హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ సూచించారు. జనవరి 25న శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు జిల్లా ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బందిచేత " ఓటర్ల ప్రతిజ్ఞ" చేయించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1950 జనవరి 25న జాతీయ ఎన్నికల కమిషన్ ఏర్పడిందన్నారు. ఆ రోజునే జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదన్నారు. ప్రజాస్వామ్యం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను గ్రహించి మీతో పాటు మీ కుటుంబ సభ్యులకు, తోటి స్నేహితులు ఓటు హక్కు వినియోగించుకోవడం పై అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకు రావాలని సూచించారు.అనంతరం అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్ పోలీస్ అధికారులు, సిబ్బంది చేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించినారు.ప్రతిజ్ఞ: భారత పౌరులమయిన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని మనతోపాటు ఎన్నికలు జరిగినప్పుడు ఓటు వేసేందుకు మన చుట్టుపక్కల వారిని కూడా తీసుకురావాలన్నారు. మతం, జాతి, కులం, వర్గ, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాం"ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయసారది, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాస రెడ్డి ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్.సీ.సీ విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల మరణాలను నివారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కౌలు రైతు సంఘం డిమాండ్

నిజం చెపుతాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర జనవరి 25పుట్లూరు మండలం ఓబులాపురం గ్రామానికి చెందినటువంటి రైతు హఠత్ మరణం చెందారనిరైతు పుల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘం డిమాండ్ చేయడం జరిగినది ఈ సందర్భంగా పుట్లూరు మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ సమీపాన విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది

కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్ రైతు సంఘం నాయకులు ఎన్ గోపాలకృష్ణ టీ.బాలగుర్రయ్య ఏ.చిన్న కుల్లాయప్ప మాట్లాడుతూనిన్న రాత్రి పుట్లూరు మండలం ఓబులాపురం గ్రామానికి చెందినటువంటి పుల్లయ్య వయసు 45 సంవత్సరాలు హఠాత్తుగామరణించడం జరిగినది పుల్లయ్యకు ఇద్దరు కుమారులు తనకు ఉన్నటు వంటి మూడు ఎకరాల పోలంలో వ్యవసాయం పనులుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు తనకు ఉన్నటువంటి పొలంలో పంటలు సాగు చేయడానికి అప్పులు చేసి పెట్టుబడులు పెట్టడం జరిగినది పండిన పంటకు సరైన గిట్టుబాటు ధరలు లేక



అతివృష్టి అనావృష్టి కారణాలతో పంటలు సరైన దిగుబడి లేక కృంగిపోయినటువంటి రైతు హఠాత్తుగా మరణించడం జరిగినది %చీణా% కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే రైతాంగానే అన్ని విధాల ఆదుకుంటామని హామీలు ఇవ్వడంతోనే ప్రభుత్వం పైన రైతులు చాలా ఆశలు పెట్టుకొని ఎదురుచూస్తున్న పరిస్థితులు ఏర్పడ్డాయి కానీ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 8 నెలలు గడుస్తున్నా కూడా రైతుల పట్ల రైతాంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా రైతాంగాన్ని ఏ విధంగా కూడా ఆదుకోకుండా వ్యవహరించిన తీరును ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం. కౌలు రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నాం ఇప్పటికైనా స్పందించి రైతాంగానికి పెద్దపీట వేస్తామన్న హామీని నెరవేర్చి పెట్టుబడి సహాయం కింద ఇస్తామన్న ప్రతి రైతుకు 20వేల రూపాయలు పెట్టుబడి సహాయం వెంటనే ఇవ్వాలని అలాగన్ని, రైతులు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధరలు ప్రభుత్వం వెంటనే కల్పించాలని కరువు జిల్లా అయినటువంటి అనంతపురం జిల్లాలో అనేకమంది రైతులు కౌలు రైతులు పంటలు నష్టపోయి పెట్టుబడులు రాక బలవన్ మరణాలకు హఠాత్ మరణాలకు గురికాకుండా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము మృతి చెందినటువంటి రైతు పుల్లయ్య కుటుంబానికి 25 లక్షల రూపాయలు తక్షణ సహాయం చేయాలని రైతుకు ఉన్నటువంటి అప్పులన్నీ కూడా ప్రభుత్వమే చెల్లించేలా బాధ్యతలు చేపట్టాలని కోరుతున్నాము ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకుల అంకిరెడ్డి కుల్లాయప్ప నాగ పుల్లయ్య ఓబులేసు తదితరులు పాల్గొన్నారు

జిల్లాలో ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం

కాకినాడ, జనవరి 25 (నిజం ప్రతినిధి):15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం శనివారం కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఏడీసీ కేటీ సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన, కాకినాడ జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ మురళీకృష్ణ హాజరయ్యారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ఐదుగురు సీనియర్ సిటిజన్లను సత్కరించారు. 2025, జనవరి 21 నాటికి 18 సంవత్సరాల పూర్తి చేసుకున్న 8 మంది యువ ఓటర్లకు జేసీ, కమిషనర్, జేఎన్టీయూ వీసీ చేతులు మీదుగా ఈ ఎపిక్ కార్డులు అందజేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కాకినాడ పట్టణ నియోజకవర్గానికి సంబంధించి గత 2024-సాధారణ ఎన్నికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏఈఆర్ఓలు, బిఎల్వోలకు ప్రశంస పత్రాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ..భారతదేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ చాలా ప్రత్యేకమైనదన్నారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే ప్జాప్రతినిధులను కేవలం ఓటు హక్కు ద్వారానే ఎంపిక చేసుకోవడం జరుగుతుందని, 40 శాతం ప్రజలు ఓటు హక్కుపై సరైన అవగాహన లేకపోవడంతో నిరంకుశత్వానికిగురై, తమ హక్కులు కొల్పోవడం ద్వారా ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతుందన్నారు. ఓటు హక్కు వినియోగం ద్వారా ప్రజాస్వామ్య ఎదుగుదలకు పాటు పడేందుకు అవకాశం ఉంటుందని మన దేశం యొక్క ఎన్నికల విధానంపై తనకు చాలా నమ్మకం ఉందని గత మే నెలలో జరిగిన సాధారణ ఎన్నికలు-2024లో పాడేరు నియోజకవర్గ ఎన్నికల అధికారి(ఆర్వో)గా పనిచేయడం మంచి అనుభూతిని ఇచ్చిందని ఆమె తెలిపారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఏర్పడిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం నుంచి ఆయన జిల్లా వాసులందరికీ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కాకినాడ జిల్లాకు సంబంధించి సుమారుగా 16 లక్షల మంది ఓటర్లగా నమోదయి ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా

అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు అత్యధిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గత 2024లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 80.03 శాతం ఓటింగ్ నమోదైయిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కొత్త ఓటర్లు నమోదవుతున్నందున ఓట హక్కు విలువను తెలియపరుస్తూ ఓటర్లకు చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. 18-19 మధ్య వయసులో ఉన్న యువత ఎక్కువ సంఖ్యలో ఉన్నందున వారంతా ఓటు హక్కు నమోదు చేసుకునేలా కళాశాల స్థాయిలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఎక్కువమంది ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో అత్యంత పారదర్శకంగా ఓటు నమోదు ప్రక్రియ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వీటితోపాటు గరుడ యాప్, ఓటర్ హెల్ప్ లైన్, జాతీయ ఎన్నికల సంఘం పోర్టల్ ద్వారా సులభంగా ఓటు నమోదు చేసుకోవచ్చని, అదేవిధంగా క్షేత్రస్థాయిలో బిఎల్వోలు కూడా అందుబాటు ఉన్నారని ఆయన తెలిపారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ఎన్నికలు ఏ సందర్భంలో జరిగినా ప్రతి ఒక్క ఓటు చాలా విలువైనదనే విషయాన్ని గుర్తు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఈ సందర్భంగా తెలిపారు.జేఎన్టీయూ వీసీ మురళీకృష్ణ మాట్లాడుతూ భూమి మీద జీవించడానికి ఓ2(గాలి) ఎంత అవసరమో ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు చాలా విలువైనదన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రత్యేక స్థానం ఉందని, రానున్న రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా భారతదేశానికి అత్యద్భుతమైన భవిష్యత్తులో ఉందని ఆయన అన్నారు. కనుక యువత ప్రతిక్షణాన్ని వినియోగించుకుంటూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. నా ఒక్క ఓటే కదా అని నిర్లక్ష్యం చేయవద్దని ఆయన ఈ సందర్భంగా యువతకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మనోహర్, ఎంహెచ్ఓ డా. ఎం.పృథ్వీచరణ్, టౌన్ ప్లానింగ్ అధికారి కృష్ణారావు, జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు జి. సాయిబాబా(టీడీపీ), ఆర్. వెంకటేశ్వరరావు, కే. కృష్ణమోహన్ (అప్), కాకినాడ అర్బన్ డిప్యూటీ తహశీల్దార్ కృష్ణ కూమారి, ఎన్నికల డీటీ కె.గోవింద రాజు, బి.రాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.తొలిత జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కాకినాడ జేడ్పీ జంక్షన్ వద్ద నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా జెండా ఊపి ప్రారంభించారు. జేడ్పీ జంక్షన్ వద్ద ప్రారంభమైన ఈ అవగాహన ర్యాలీ సీబీఎం జంక్షన్, త్రీ లైట్ జంక్షన్ మీదుగా వివేకానంద పార్కు వరకు సాగింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా,మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ఈ ర్యాలీలో వివిధ శాఖల అధికారులు, ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గణతంత్రదినోత్సవం సందర్భంగా ఆదివారం ఎంపీడీవోఆఫీస్ నందు జాతీయపతాకావిష్కరణ

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 25తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జాతీయ పండుగ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయపతాకావిష్కరణ ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు జరుగునని ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది విధిగా హాజరుకావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.శ్రీనివాస్ తెలియజేశారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

బిజెపి జిల్లా అధ్యక్షులు నాగేంద్ర ఎమ్మెల్యే నల్లమిల్లిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

తూర్పుగోదావరి జిల్లా(అనపర్తి) జనవరి 25 నిజం చెప్తా న్యూస్ బిజెపి నూతన అధ్యక్షులు పీక్కి నాగేంద్ర రామవరంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నివాసం వద్ద అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.అనపర్తి మండలం రామవరంలో తూర్పుగోదావరి జిల్లా బిజెపి నూతన అధ్యక్షులు పీక్కి నాగేంద్ర ని సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి.అనపర్తి నియోజకవర్గ ఎన్డీఏ నాయకుల పరిచయ కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ని అనపర్తి నియోజకవర్గ ఎన్డీఏ నాయకులు ఒక్కొక్కరు పరిచయం చేసుకొవడంజరిగింది.తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులుగా పిక్కి నాగేంద్ర నియమితులైన సందర్భంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, బిజెపినాయకులు.నాయకులు,కార్యకర్తల సలహాలు,సూచనలతో తూర్పుగోదావరి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

మోడరన్ హైస్కూల్ లో ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్, వార్షికోత్సవ వేడుకలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం), చల్లా శ్రీనివాస్..జిల్లాఇంచార్జ్.. జనవరి 25..నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం పట్టణంలో ఎస్.ఎం.టి.జి. ఎం. డి. మోడరన్ హైస్కూల్ నందు శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్, గణిత, సాంఘిక శాస్త్ర నమూనాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రతి ప్రాజెక్టును విద్యార్థులు సందర్శకులకు చక్కగా వివరించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ.... విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించడానికి ప్రతి సంవత్సరం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య మోడరన్ హైస్కూల్ యానివర్సరీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. శాస్త్రీయ నృత్యాలు, జానపద నాట్యాలు, సాంఘిక అంశాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు కనుల పండుగగా సాగాయి. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మోడరన్ అధినేత లయిన్ డాక్టర్ జి. వి. రావు, డిగ్రీ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు, హైస్కూల్ హెచ్.ఎం ఎం. చిట్టిబాబు, డిగ్రీ అకడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి,సీనియర్ తెలుగు పండిట్ ఏవీఎస్ ప్రసాద్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు మాట్లాడుతూ.... విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి శాస్త్రీయ సాంస్కృతిక కార్యక్రమాల ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంలో మోడరన్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేరెంట్స్ నుంచి అభినందనలు దక్కడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ కోఆర్డినేటర్ వై రాజు, హైస్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

ఓటుహక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోండి :- తాసిల్దార్ బి ఎస్ వి వి కృష్ణ

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 25 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు హై స్కూల్ నందు ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా స్కూలువిద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు తరువాత 50 సంవత్సరాల నిండిన ఓటర్లకి సన్మానం చేశారు, ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు బహుమతులుఅందజేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ బి ఎస్ వి వి కృష్ణ మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రవి , హై స్కూలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ రెవిన్యూ అధికారులు అశోక్,పోతురాజు మరియుసిబ్బంది,గ్రామస్తులు,పిల్లలు పాల్గొన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉరితాడును ముద్దాడుతున్న రైతన్నలు....

- రైతు ఆత్మహత్యలు అన్ని కాంగ్రెస్ హత్యలే.....
- బాధితులను ఆదుకోవడంలోనూ ప్రభుత్వం అలసత్యం ...
- రుణమాఫీ రైతు భరోసాపై మోసం చేసిన సర్కారు...
- అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టే పాలక ప్రభుత్వం.
- ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబన్న





మహబూబాబాద్ బ్యూరో జనవరి 25 (నిజం న్యూస్)రాష్ట్రంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ చేస్తున్న హత్యలేనని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబన్న ఆరోపించారు. రుణమాఫీ రైతు భరోసా విషయంలో ప్రభుత్వం మోసం చేయడం వలనే దిక్కుతోచక అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వంలో స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు లక్షల రుణమాఫీ అయిందని చెబుతున్న ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేసిన దాఖలాలు లేదని అన్నారు. ప్రజలు రైతులు కష్టాలు పడుతుంటే సీఎం టూర్ లో మంత్రులు పక్కా రాష్ట్రాల టూర్ లో బిజీగా ఉన్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 48 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వారి కుటుంబాలకు అండగా నిలవాలని సోయి కూడా మంత్రులకు లేదని ఎస్కే బాబన్న విమర్శించారు. ప్రస్తుతం మంత్రులు వారి కుటుంబాలు తప్పితే ఎవరు సంతోషంగా లేరని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు కంటతడి పెడుతున్నాయని అన్నారు. ఈ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. 50 శాతానికి పైగా రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదని రైతుబంధు వేయలేదని గృహ జ్యోతి పథకం విఫలమైందని విమర్శించారు. తక్షణమే రైతుల రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వాన్ని గద్దె దించేలా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అదిక వడ్డీలతో ప్రజలకు ఇబ్బంది కలిగించిన వ్యక్తులకు జరిమానా విధింపు

ఇల్లంతకుంట జనవరి 25(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన మామిడి రాజ ఎల్లయ్య, ముస్కానిపేట కి చెందిన బొమ్మరావేని రాజు అనే ఇద్దరు వ్యక్తులు అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వహిస్తూ ప్రజల ఆర్థిక అవసరాలు ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలు వసూలు చేస్తున్నడాన్నా సమాచారం మేరకు నవంబర్ నెలలో తనిఖీలు నిర్వహించగా వారి ఇరువురు వద్ద ప్రామిసరీ నోట్స్, డాకుమెంట్స్ లభించిగా వారి ఇరువురుపై పై కేసు నమోదు చేసి కేసు విచారాణ అనంతరం జిల్లా కలెక్టర్ మామిడి రాజ ఎల్లయ్య కి 30,000/- రూపాయల జరిమాన బొమ్మరవేణి రాజు కి 5000/- జరిమానా విధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ.ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేస్తూ, అట్టి అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని,చట్ట విరుద్ధంగా,అధిక వడ్డీ రేట్లతో ఎవరైనా దౌర్జన్యం చేస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజలు ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్ధతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలి అని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు స్థానిక పోలీసు స్టేషన్ లో,లేదా డయల్100 కు పిర్యాదు చేయగలరు.

"నాలా" నిర్మాణాలపైవిచారణ...

నాలాపై బిల్డింగ్ కడుతున్న స్పందించనీ కమీషనర్ శీర్షికన పలుకతనాలను ప్రచురించిన "నిజం చెపుతాం" దినపత్రిక.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 25, (నిజం న్యూస్)మహబూబాబాద్ నుండి ఇల్లందుకు వెళ్లే రహదారిలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో "నాలపై" నిర్మిస్తున్న బిల్డింగ్ పై రేపు విచారణ జరగనుంది.రాష్ట్ర డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విచారణ అధికారిని నియమించి నాలా పై నిర్మిస్తున్న దానిపై పూర్తి విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించడం జరిగినది.వరంగల్ ప్రాంతీయ డైరెక్టర్ షాహిద్ మసూద్ ను విచారణ అధికారిగా నియమిస్తూ రాష్ట్ర డైరెక్ట్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కమిషనర్ , మెమో నెంబర్.773369/2024/%జ2, ణ్%: 22-01-2025. ద్యారా ఆదేశించ్చినారు. ఈ మెమోలో మహబూబాబాద్ మునిసిపల్ కమీషనర్, నాలా నిర్మాణం స్థలం భవనం వద్ద టౌన్ ప్లానింగ్, నీటిపారుదల శాఖ సిబ్బందితో సంబంధిత రికార్డులు, నిర్దిష్టమైన రికార్డ్ లతో టౌన్ ప్లానింగ్ ఇరిగేషన్ సిబ్బందితో సంబంధిత విచారణకు హాజరు కావాలని కోరినారు, 25 తేది 2 గంటలక సంబంధించిన పూర్తి వివరాలుతో విచారణ వరకు హాజరుకావాలని కోరడం జరిగింది.నాలా నిర్మాణంపై విచారణ సోమవారానికి వాయిద.మహబూబాబాద్ నుండి వెళ్లేందుకు వెళ్లే దారిలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలోని నాలాపై నిర్మిస్తున్న బిల్డింగ్ పై విచారణ సోమవారానికి వాయిదా పడినట్లు విశ్వసనీయ సమాచారం. విచారణ అధికారి అయిన వరంగల్ ప్రాంతీయ డైరెక్టర్ షాహిద్ మసూద్ అత్యవసర పనులు ఉన్నందున ఈ విచారణన సోమవారానికి వాయిదా వేసినట్లు అత్యంత

విశ్వాసనీయ సమాచారం. విచారణలో ఈ బిల్డింగ్ నాలా వద్ద నిర్మిస్తున్నట్లు తేలితే బిల్డింగ్ కూలగొట్టడానికి అవకాశాలు ఉన్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి.

ఓటు హక్కు వజ్రాయుధము. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 25, (నిజం న్యూస్)ప్రజాస్వామ్య ములో ఓటు హక్కు వజ్రాయుధమని , 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారము మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 15 వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు, ఉద్యోగులతో ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 15 వ జాతీయ ఓటరు దినోత్సవము సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహన కలిపించికోవాలని కలెక్టర్ సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు పూర్తి అయిన వారికి ఓటు హక్కు కలిపిస్తూ ఎపిక్ కార్డ్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, వీరబ్రహ్మ చారి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

కమ్మ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ..

బయ్యారం,జనవరి.25.(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర కమ్మ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ బయ్యారం మండల కేంద్రంలో మండల కమ్మ మహాజన సంఘం కార్యాలయంలో అధ్యక్షులు యార్లగడ్డ శేషగిరి రావు ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగవరపు శ్రీ రామకృష్ణ ప్రసాద్, కోశాధికారి కండెపునేని రత్నాకర్ రావు, వరంగల్ కమ్మ సేవా సంఘం నాయకులు ఎలమంచిలి కృష్ణారావు లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సంఘంలో పేద,నిరుపేద కుటుంబాలకు అండగా సంఘం కార్యాచరణ తీసుకొని వారి అభివృద్ధిలో భాగం కావాలని, ప్రబుత్వ పథకాలలో అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని,నిరుపేద విద్యార్థులను గుర్తించి కమ్మ సేవా సంఘాల ద్వారా స్కాలర్షిప్లు ఇప్పించి వారి అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణలో కమ్మ మహాజన సంఘం బయ్యారం మండల అధ్యక్షులు యార్లగడ్డ శేషగిరి రావు, ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి బాబురావు, ఉపాధ్యక్షులు పుట్టగుంట సత్యనారాయణ, ట్రెజరర్ పుసులూరి మాధవ రావు కమిటీ సభ్యులు కొల్లా హరినాద్ బాబు, యార్లగడ్డ హనుమంత ప్రసాద్, వల్లేపల్లి కృష్ణారావు, ఎలమర్తి వెంకటేశ్వర్లు, నంబూరి మధు, జలుగురీ మాధవరావు, కొల్ల వెంకటేశ్వర రావు, మక్కెన తిరుపతి రావు, దినేష్, కపిల్ తదితరులు ఉన్నారు.

డబుల్స్ షటిల్స్ ను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్...

గార్ల, జనవరి 25, నిజం న్యూస్:- గార్ల మండలం కత్తుల ఎల్లమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డబుల్స్ షటిల్ క్రీడా పోటీలను మండల సొసైటీ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు, స్థిర నివాసి, వడ్లమూడి దుర్గాప్రసాద్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. శుక్రవారం స్థానిక జీవంచిపల్లి శివారులో కత్తుల ఎల్లమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పల్లె పంగు నాగరాజు నేతృత్వంలో ఈ డబుల్స్ షటిల్ టోర్నమెంట్ పోటీలను వడ్లమూడి దుర్గాప్రసాద్ ప్రారంభించి, తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. తొలి డబుల్స్ షటిల్ టీం ప్రశాంత్, చిట్టి వర్సెస్ అరుణ్ సంపత్, మండా శ్రీను గౌడ్, నరేందర్ శేఖర్ వర్సెస్ శ్రీను రవీందర్ మైదానంలో ఆడారు. మెయిన్ ఎంపైర్స్ గా సీనియర్ క్రీడాకారుడు ఎండి జిలాని, తోడేటి రాము, లైన్ ఎంపైర్స్ గా సాయి గిరి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మూడ్ శివాజీ చౌహన్, మండల ట్విట్టర్ కందునూరి ఈశ్వర్ లింగం, బానోత్ హాతిరాం నాయక్, రవి, గ్రామ పెద్దలు గిన్నారపు సీతారాములు, వ్యాఖ్యాతగా కళాకారుడు సిహెచ్, రవీందర్, గురు ప్రముఖులు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమ్మాపురం జెడ్పీఎస్ఎస్ పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ

తొర్రూరు జనవరి 25(నిజం చెప్పుతాం) తొర్రూరు మండలంలోని అమ్మాపురం జెడ్పీఎస్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థి ముద్దం పెద్దిరెడ్డి-శిరీష దంపతుల తల్లిదండ్రులు ముద్దం సత్తిరెడ్డి-ఎల్లమ్మల జ్ఞాపకార్థం సూరం ఉపేందర్ రెడ్డి సూచన మేరకు ముద్దం సోమిరెడ్డి శనివారం అమ్మాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయ బృందానికి మైక్ సెట్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులు పెద్దిరెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరన్న, నాగ మల్లయ్య, సారయ్య, సునీత, గౌసియా మరియు ముద్దం విజయ తదితరులు పాల్గొన్నారు.

నేడు మాంసం దుకాణాలు బంద్

- మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

తొర్రూరు జనవరి 25(నిజం చెప్పుతాం)జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా మాంసం దుకాణాలు బంద్ చేయాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. మోసం విక్రయాలకు పాల్పడే వ్యక్తుల పైన దుకాణాల పైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా మటన్ షాపులో యజమానులు చికెన్ షాప్ ల యజమానులు క్రయవిక్రయాలు జరిపినట్లు తెలిస్తే వారికి 5000 రూపాయల జరిమానా తో పాటు వారి యొక్క షాపును సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం:జనవరి. 25.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలోని ఈ మధ్యకాలంలో గొర్రెలను,నాటు కోళ్లు పోషించుకుంటున్న రైతులు,కురుమ గొల్ల నర్సంగుల వీరన్న కు చెందిన గొర్రెలు వీధి కుక్కల దాడిలో 15 మృతి చెందాయి. అలాగే కొత్త సోమిరెడ్డి ఇంటి ఆవరణలో పెంచుకుంటున్న 60 నాటు కోళ్ల ను పిచ్చి కుక్కలు దాడిలో చనిపోవడంతో,ఆ రైతులను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య శనివారం వారి కుటుంబాలను పరామర్శించి జరిగిన నష్టం పై ఆరా తీశారు.వారికి ప్రభుత్వం తరపున ఏమైనా సబ్సిడీ ద్వారా సహాయం అందించగలమా, లేదా.. అని అధికారులు అడిగి తెలుసుకొని వారికి భరోసా కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుక్కల నిర్మూలనకు కావలసిన జాగ్రత్తలు పాటిస్తూ, వాటి సస్యరక్షణ చర్యలు చేసే విధంగా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి నరేందర్, మండల అధ్యక్షుడు మండా నాగరాజు, తిరుమల ప్రభాకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్, సూరం సుధాకర్ రెడ్డి,వెంకటపతి,వేల్పుల శ్రీనివాస్,నర్సయ్య, వీరస్వామి,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత పెద్దాపూర్ మాజీ ఉపసర్పంచ్ కొప్పు ఎర్రయ్య

వెల్దండ జనవరి 25 (నిజం చెపుతాం)వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి మాజీ ఉపసర్పంచ్ కొప్పు ఎర్రయ్య 5000 వేలు రూపాయల విరాళం అందజేశారు. వారు మాట్లాడుతూ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు కాలజ్ఞానంలో చెప్పిన విషయాలు తూచా తప్పకుండా జరుగుతున్నాయి కాలజ్ఞానం ద్వారా కులమత బేధాలు లేకుండా మానవులంతా కలిసిమెలిసి బ్రతకాలని చాటిచెప్పారు స్వామి అటువంటి స్వామివారి దేవాలయం నిర్మాణానికి తన వంతు సహాయం అందించడం సంతోషకరంగా ఉంది అన్నారు. దేవాలయ కమిటీ నిర్మానికులు కొప్పు ఎర్రయ్యను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నెంట రాజు, వీరారెడ్డి,దుగ్గపురం యాదయ్య, బైండ్ల వెంకటయ్య, పసుపుల రాఘవేందర్ గుప్తా,కంటం అంజన్ కుమార్,కాగుల శీను ఆర్టిసి,పోలే శ్రీను,పోలె యాదయ్య,లింగ వెంకటయ్య, నెంట శ్రీను,కాగులమల్లేష్,మెండే మల్లేష్, రాజు యాదవ్,బైక్ శ్రీను దేవాలయ నిర్వాహకులు వెల్దండ కృష్ణమాచారి,చెన్నోజు అంజనాచారి,చెన్నోజు ప్రసాద్, చెన్నోజు సాయి కిరణ్ గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కూలీల శ్రమను దోచుకుంటున్న ఇటుక బట్టీల వ్యాపారులు...

- మానుకోట జిల్లా పరిధిలో సుమారు 50 కి పైగా ఇటుక బట్టీలు నడుస్తున్నవి.
- బయ్యారం మండలంలోని కొత్తపేట,సత్యనారాయణపురం, మొదలుకొని కొన్ని గ్రామాలలో రోడ్లకు ఇరువైపులా ఇటుక బట్టీలు వెలిశాయి.
- నేషనల్ హైవే రోడ్డు పక్కకు వెలిసిన ఈ ఇటుక బట్టీల వల్ల దుమ్ము , ధూళి ఎగిసిపడటం వల్ల రోడ్డుపై వెళ్లే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారు.
- కూలీల శ్రమను దోచు కుంటున్న ఇటుక బట్టీల వ్యాపారులు.
- ఇటుక బట్టీలపై ఆజమాయిసీలేని సంబంధిత శాఖల అధికారులు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 25, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లాలో అక్రమ ఇటుక బట్టీల నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయి. ఇటుక బట్టీల వ్యాపారులు కూలీల శ్రమను దోచుకుంటున్నారు.మానుకోట జిల్లాలో నీ మహబూబాబాద్, కురవి, బయ్యారం మండలంలోని కొత్తపేట, సత్యనారాయణపురం తదితర గ్రామాలలో సుమారు 50 కి పైగా ఇటుక బట్టీలు నడుస్తున్నవి. కొత్తపేట, సత్యనారాయణ పురం మరికొన్ని గ్రామాలలో నేషనల్ హైవే రోడ్డుకు ఇరుపక్కల ఇటుక బట్టీలు పెట్టడం వలన, బట్టీలను కాల్చడం వలన విపరీతమైన పొగ, దుమ్ము, ఎగిసిపడుతూ నేషనల్ హైవే మీద వెళ్తున్న వచ్చి పోయే దారి కనిపించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ద్విచక్ర వాహనదా రులు సైతం ఈ హైవే రోడ్డుపై వెళ్లలేని పరిస్థితులు. బయ్యారం మండలంలో 1/70 యాక్ట్ ఉన్నందున ఇక్కడి ఇటుక బట్టీల వ్యాపారులు కోయ, గిరిజన రైతుల భూములను కౌలుకు తీసుకుంటున్నారు. అత్యల్పంగా కౌవుల డబ్బులు ఇస్తూ, వీరి భూములలో ఇటుక బట్టీలు పెట్టి అధిక మొత్తంలో లాభాలు అర్జిస్తున్నారు. ఈ ఇటుక బట్టీల వ్యాపారులు మైనింగ్ లైసెన్సులు తీసుకోరు. ఒకవేళ లైసెన్సు కోయ, గిరిజన రైతుల పేరుపై ఒకటి రెండు తీసి వాటి పేరుపైనే పెద్ద మొత్తంలో ఇటుక బట్టీలు పెడుతూ అక్రమ%శీ%గా లాభాలు సంపాదిస్తున్నారు. ఈ ఇటుక బట్టీలపై అజమాయేసి చేసే శాఖల అధికారులు తనిఖీలు చేయకపోవడం, ఒకవేళ తనిఖీలు చేసిన నామమాత్రంగానే చూసి చూడనట్లు ఉండటం, ఈ శాఖలకు సంబంధించిన అధికారులకు పెద్ద మొత్తంలో "ఆమ్యామ్యాలు" అందడం జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు నిక్కచ్చిగా వ్యవహరించినట్లయితే గిరిజనేతరులు ఇక్కడ ఇటుక బట్టీలు పెట్టే అవకాశం ఉండదనిప్రజలుఆరోపిస్తున్నారు. మిగతాది రేపు

గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి.
- ప్రతి మండలంలో ఒక గ్రామంలో 4 పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలి
- ప్రారంభించు గ్రామాలలో ముందస్తుగా సీఎం సందేశం ప్రదర్శించాలి.
- నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 25, (నిజం న్యూస్)జనవరి 26 గణతంత్ర దినోత్సవ నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల మాట్లాడుతూ,గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు.4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ %ఉ% నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు.4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు.4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ చేయాలని , ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నాలుగు సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మ చారి, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాల పై దాడులు..

- ఎక్సైంజ్ సిఐ బిక్షపతి

గూడూరు ప్రతినిధి జనవరి 25 నిజం చెబుతాంగుడుంబానునిర్మూలించేందుకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కొత్తగూడ మండలం లోని రౌతు గూడెం, పొగుళ్లపల్లి, మూడు చెక్కల తండా, బోరింగ్ తండా, గ్రామాల్లో గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించడం జరిగింది.ఈ దాడులలో 1 కేసు నమోదు చేసి, ఒకరిని అరెస్టు చేయడం జరిగింది, 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 400 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది.అరెస్టు చేసిన మహిళను అలాగే నలుగురు అనుమానితులను ఎమ్మార్వో కొత్తగూడ ముందు బైండోవర్ చేయటం జరిగింది...వారి వివరాలుబానోతు శాంతమ్మ, మూడు చెక్కల తండా, భూక్య పూలమ్మ, రౌతు గూడెం.భూక్య వాలి,రౌతు గూడెం జూల అరుణ, పొగుళ్లపల్లి భైరబోయిన రాములుపొగుళ్లపల్లిఈ దాడులలో గూడూరు సీఐ భిక్షపతి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య మరియు సిబ్బంది సుధాకర్, నరేష్, యుగంధర్, నందకిషోర్ పాల్గొన్నారు.ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శ్రీ కమలహాసన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర మరియు ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తున్నాము. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 25 (నిజం చెపుతాం)అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం జనవరి 25వ తేదీన ఏర్పడిన నేపథ్యంలో, ఈరోజును జాతీయ ఓటర్ల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. యువ ఓటర్లను ప్రోత్సహించడం, కొత్త ఓటర్లను నమోదు చేయడం, అందరికీ సమానంగా ఓటు హక్కు కల్పించడం ఎన్నికల కమిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరిని ఎన్నికల ప్రక్రియలో భాగం చేసేందుకు ఎన్నికల కమిషన్ స్వీప్ వంటి అనేక కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల కమిషన్ ప్రతి సంవత్సరం రెండుసార్లు ప్రత్యేక రివిజన్ కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకొని మంచి సమాజ, దేశ నిర్మాణం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా విలేజ్ ఇన్ పార్టర్షిప్ సంస్థ ప్రతినిధి నాగేంద్ర స్వామి, ట్రాన్స్ జెండర్ రమ్యరెడ్డి, ఆర్డీఏ అధ్యక్షురాలు చిన్నమ్మ థమస్, విద్యార్థులు కూడా ఓటర్ల దినోత్సవం పై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ఓటర్లకు, తొలిసారి ఓటరుగా నమోదైన యువ ఓటర్లకు వారికి, పాత్రికేయ, దివ్యాంగ ఓటర్లకు, మహిళా ఓటర్లకు, ట్రాన్స్ జెండర్ ఓటర్లకు అధికారులు సన్మానం చేశారు. శాసనసభ, లోక్సభ ఎన్నికల్లో ఉత్తమంగా పనిచేసిన ఏఆర్ఓ లకు, ఇతర సిబ్బందికి అదనపు కలెక్టర్లు ప్రశంసా పత్రాలతో పాటు, మెమంటోలను ప్రదానం చేశారు. అదేవిధంగా, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్లు, విద్యార్థులు, ఇతర ఎన్నికల అధికారులు, వివిధ జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహా నిధి చెక్కు అందజేత

– కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ జనవరి 25 (నిజం చెపుతాం)వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ పంచాయతీ తునికిబండతాండ కి చెందిన వడ్త్యావత్ కిషన్ నాయక్ ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు అయిన 46,000 వేల రూపాయల చెక్కునూ శనివారం కల్వకుర్తి లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ,తాలూకా వడ్డెర సంఘం అధ్యక్షులు వరికుప్పల ఆంజనేయులు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కేశమళ్ళ చంద్రశేఖర్, అనిల్, కాటిక మహేష్, నందు, రఘు తదితరులు వున్నారు.

జిల్లా న్యాయమూర్తులతో అధికారిక సమావేశం

- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 25 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా న్యాయమూర్తులతో అధికారిక సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి కి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్వాగతం పలికారు. శనివారం వనపర్తి జిల్లా న్యాయమూర్తులతో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి అధికారిక సమావేశంలో పాల్గొనేందుకు వనపర్తి జిల్లాకు రావడంతో కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఆర్డీఓ సుబ్రమణ్యం ఐ.డి. ఓ.సి ప్రాంగణంలో స్వాగతం పలికారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి జిల్లా కోర్టు సమావేశ మందిరంలో న్యాయమూర్తులతో సమావేశంలో పాల్గొన్నారు.

అండర్-17 క్రికెట్ పోటీల్లో రాధిక కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థి ఎంపిక

- విద్యార్థి: వి. రావుల నాయక్
- ప్రిన్సిపల్ ,ఎకడమిక్ డీన్ మరియు పి ఈ టి అభినందనలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం క్రికెట్ పోటీల్లోప్రతిభను చాటిన రాధికా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి వి రాహుల్ నాయక్..మణుగూరు: జిల్లాస్థాయి అండర్-17 క్రికెట్ పోటీల్లో రాధిక కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థి వి. రావుల నాయక్ ప్రతిభను చాటాడు శనివారం పాఠశాలలో పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అభినందించారు స్థానిక మణుగూరు మండల రాజీవ్ గాంధీ నగర్ రాధికా కాన్సెప్ట్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి వి రాహుల్ నాయక్ జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో(టి డి సి ఎ)(తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్) అండర్ 17ఇంటర్ టి20 టోర్నమెంట్ లో 17 లో ఎంపిక చేయబడ్డాడు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ ,ఎకడమిక్ డీన్ మరియు పి ఈ టి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

భద్రాచలం అభివృద్ధికి ఎమ్మెల్యే తెల్లం కృషి అభినందనీయం

– పవర్ బాయ్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.....!

భద్రాచలం జనవరి 25 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరం కాలంలోనే భద్రాచలం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అభినందనీయుడని పవర్ బాయ్స్ నాయకులు వల్లపు ప్రేమ్ కుమార్ అన్నారు. శనివారం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు జన్మదినాని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పవర్ బాయ్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా వైద్యుడిగా విద్యావంతుడిగా అత్యధిక మెజార్టీతో గెలిచిన వెంకట్రావు ఏజెన్సీ వ్యాప్తంగా నిరంతరం పర్యటిస్తూ సామాన్య ప్రజలకు పాలనను చేరువ చేశారని అన్నారు. ప్రత్యేకంగా యువజన రంగంపై దృష్టి సారించి యువతి యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే వెంకట్రావు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వినాయక చవితి దసరా ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖను ఇతర శాఖలను అప్రమత్తం చేసి ఉత్సవాలను విజయవంతం చేసి యువకుల మనసులో శాశ్వత స్థానాన్ని ఎమ్మెల్యే పొందారని కొని ఆడారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువా తో సత్కరించి పుష్పగుచ్చాలు ఇచ్చి కేకును కట్ చేసి మిఠాయిలు పంచారు. తనను అభినందించడానికి వచ్చిన యువకులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోనే అత్యంత వైభవంగా వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్న ఘనత పవర్ బాయ్స్ కె దక్కుతుందని భవిష్యత్తులో ఈ కమిటీ మరింత ఐక్యతతో ఉత్సవాలతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. నేటి రాజకీయాలకు యువతే కీలకమని దేశ సమగ్రతను కాపాడేందుకు యువకులు రాజకీయాలలోకి రావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు కోరారు. ఈ కార్యక్రమంలో పవర్ బాయ్స్ సభ్యులు సందీప్ శతకీర్తి సతీష్ సంతోష్ సాయి వర్మ రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 25 (నిజం చెపుతాం)శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మరి కుంట లోని గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నుంచి నిర్వహించిన భారీ ర్యాలీని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు జండా ఊపి ప్రారంభించారు. ఉత్సాహంగా సాగిన ఈ ర్యాలీ ఐడిఓసి లోని సమావేశ మందిరం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఐ డి ఓ సి సమావేశ మందిరంలో అందరు " భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము" అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మంచి సమాజాన్ని నిర్మించడానికి ఓటు హక్కు సామాన్యులకు వజ్రాయుధం లాగా పనిచేస్తుందని, కాబట్టి ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవడమే కాకుండా దానిని వినియోగించుకోవాలని చెప్పారు. ప్రజాస్వామ్యంలో పేద, ధనిక, కులం, మతం తేడా లేకుండా ప్రతి ఒక్కరికి భారతీయ ఎన్నికల కమిషన్ ఓటు హక్కు కల్పిస్తుందని, కాబట్టి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లాలో 2.8 లక్షల ఓటర్లు ఉన్నారని, అందులో 50 శాతానికి పైగా మహిళ ఓటర్లు ఉన్నారని చెప్పారు. 2023, 2024 లో జిల్లాలో శాసనసభ, లోక్ సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. లోక్సభ ఎన్నికల్లో వృద్ధులు వికలాంగులైన వారికి 205 మందికి హోం వోటింగ్ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఎన్నికల్లో సమర్థంగా విధులు నిర్వహించి, విజయవంతం చేయడానికి పనిచేసిన సిబ్బందిని ప్రశంసించారు.

జెండా పండుగ రోజు నాలుగు సంక్షేమ పథకాలు అమలు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 25 (నిజం చెపుతాం) ప్రభుత్వం జనవరి 26న 4 ప్రతిష్టాత్మక పథకాలు ప్రరంభించనున్న నేపథ్యంలో జిల్లాల్లో చేయాల్సిన ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ కార్యక్రమాన్ని ప్రతి మండలంలోని ఒక గ్రామంలో జనవరి 26 న మధ్యాహ్నం 1 గంటలకు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో నాలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమాలను ఒకేసారి ప్రారంభించేందుకు నాలుగు పథకాలకు నాలుగు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలానికి ఒక గ్రామామంలో జరిగే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో కార్యక్రమ నిర్వహణకు ఆయా మండల ప్రత్యేక అధికారులు ఇన్చార్జి లుగా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ నాలుగు సంక్షేమ పథకాలను వంటి గంటకు అట్టహాసంగా ప్రారంభించాలని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని ముందుగా వీడియో ద్వారా ప్రదర్శించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు వీక్షించేందుకు ఎల్ఈడి తెరలు, ఆడియో సిస్టం, టెంట్స్, తాగు నీరు వంటి మౌలిక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సీఎం ప్రసంగం అనంతరం నిర్దేశించిన అధికారులు అట్టి పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను వివరించి మంజూరు ఉత్తర్వులు లబ్ధిదారులకు ఇవ్వాలని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కోసం సంబంధిత తహసిల్దార్ వారి బృందం ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభానికి సంబంధించి సంబంధిత మండల ఎంపీడీవో ద్వారా ఒక బృందం ఏర్పాట్లు చూసుకోవాలని, రైతు భరోసా పథకం ప్రారంభం కోసం సంబంధిత మండల ఎంఏఓ, వారి బృందం ఏర్పాట్లు, అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం ప్రారంభం కోసం సంబంధిత మండల ఏపీవో, ఉపాధి హామీ సిబ్బందితో బృందం ఏర్పాట్లు చూసుకోవాలని సూచించారు. నాలుగు కార్యక్రమాల ప్రారంభ వేడుక ఆయా గ్రామాల్లో పండగ వాతావరణాన్ని తలపించేలా ఉండాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో నాలుగో కార్యక్రమాలకు సంబంధించిన ఎంపికైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పీ సీఈఓ యాదయ్య, డిఆర్డిఓ ఉమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాలికలను సంరక్షించడం సామాజిక బాధ్యత

- ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నేతలు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 25 (నిజం చెపుతాం)బాలికలను సంరక్షించటం విద్యాబుద్ధులు నేర్పి భవిష్యత్తు అందించటం సామాజిక బాధ్యతగా భావించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, గీత అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం నేపథ్యంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో శనివారం వనపర్తి జిల్లా ఆఫీసులో కృష్ణవేణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మన వ్యవస్థలో మగ పిల్లలు ఎక్కువ, ఆడపిల్లలు తక్కువ అనే అభిప్రాయం ఉందని తొలగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మగ పిల్లలతో సమానంగా అన్ని వృత్తుల్లో ఉద్యోగాల్లో ఆడపిల్లలు సత్తా చాటుతున్నారు. వంట ఇంటి నుంచి అంతరిక్షం వెళ్లే దాకా మహిళలు ఎదిగారన్నారు. సర్పంచ్ నుంచి ప్రధానమంత్రి వరకు రాణించి పాలనలో తమ ముద్ర వేస్తున్నారన్నారు. విద్యలో ఉద్యోగంలో పురుషులకు మహిళలు తీసిపోవటం లేదన్నారు. తమ కుటుంబాల్లో ఆడపిల్లలు పుట్టకూడదని నూటికి 90 శాతం కోరుకుంటున్నారన్నారు. ఆడపిల్లకుచదువు, పెళ్లి భారంగా పలువురు భావిస్తున్నారన్నారు. మగ పిల్లల కంటే ఆడపిల్లల సంఖ్య తగ్గి మగ పిల్లలకు ఈడు దాటిన పెళ్లిళ్లు కాని పరిస్థితి సమాజంలో ఉందన్నారు. ఈ పరిస్థితిపై తల్లిదండ్రులు కళ్ళు తెరవాలి అన్నారు. దురదృష్టవశాత్తు బాలికల హత్యలు, అత్యాచారాలు,వేధింపులు, అణచివేత కొనసాగుతున్నయని అరికట్టేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి సరిపోవటం లేదన్నారు. సమాజం బాధ్యత తీసుకోవాలని కోరారు. మహిళా సంఘం పక్షాన తల్లిదండ్రులను చైతన్యవంతం చేయాలని కోరారు. నాయకులు కళావతమ్మ, జయమ్మ, భూమిక, శిరీష, జయశ్రీ, పద్మ, జ్యోతి, దేవమ్మ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ మోడల్ విలేజ్ కింద బోనకల్ మండలం ఎంపిక

- ఊర్లకు ఫ్రీగా సోలార్ వెలుగులు .
ఎ లబ్ధిదారులకు ఓ వైపు ఫ్రీ కరెంట్, మరో వైపు అదనపు ఆదాయం
- 20 వేల ఫ్యామిలీలకు రూ. వేలల్లో లబ్ధి



బోనకల్,జనవరి 25, నిజం చెపుతాం:బోనకల్ మండల గ్రామాల ప్రజలకు త్వరలో ఫ్రీ సోలార్ విద్యుత్ అందనుంది. 'సోలార్ మోడల్ విలేజ్' స్కీమ్ అమలుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం బోనకల్ మండలంలో 22 గ్రామాలను ఎంపిక చేసింది. ఆయా గ్రామాల్లో పూర్తిగా ప్రభుత్వ ఖర్చుతో సోలార్ ప్యానెళ్లుఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడంతో ఒక్కో కుటుంబానికి లక్షలాది రూపాయల లబ్ధి చేకూరడమే కాకుండా, ఇండ్లతో పాటు వ్యవసాయ మోటార్లకు కూడా ఫ్రీ కరెంట్ అందనుంది.

ప్రజల తరపున అప్లై చేయనున్న అధికారులు...

ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ అందించేందుకుగానూ కేంద్ర ప్రభుత్వం 'ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన' పథకాన్ని అమలు చేస్తోంది. దేశవ్యాప్తంగా కోటి ఇండ్లపై సోలార్ విద్యుత్ ప్యానెళ్లు ఏర్పాటు చేయడమే లక్ష్యం గా పెట్టుకున్నారు. ఇందులో భాగంగానే 'మోడల్ సోలార్ విలేజ్' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పథకంలో వాస్తవానికి లబ్ధిదారుడే యూఎస్సీ నంబర్, ఆధార్, మొబైల్ నంబర్ అప్లై చేసుకోవాలి. కానీ బోనకల్ మండలంలో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఇందులో భాగంగా విద్యుత్ శాఖ అధికారులే గ్రామ ప్రజలందరి తరపున ఆన్లైన్లో అప్లై చేయనున్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న సర్వే...

'మోడల్ సోలార్ విలేజ్' స్కీమ్ కింద ఎంపికైన గ్రామాల్లో అధికారు లు సర్వే మొదలు పెట్టారు. ఆయా గ్రామాల్లో మొత్తం ఎన్ని ఇండ్లు ఉన్నాయి ? సోలార్ విద్యుత్ పరికరాలు అమర్చేందుకు రూఫ్టాప్లు అనుకూలంగా ఉన్నాయా ? వ్యవసాయ మోటార్ కనెక్షన్ల సంఖ్య ఎంత ? వాటి హార్స్ పవర్ ఎంత అనేది విద్యుత్ శాఖ ఆఫీసర్లు తేల్చనున్నారు. ఆయా కనెక్షన్లు ప్రస్తుతం నివసిస్తున్న వారి పేర్లపైనే ఉన్నాయా ? అనే వివరాలతో పాటు విద్యుత్ బిల్లుపై ఉండే యూఎస్సీ నంబర్, ఆధార్, ఫోన్ నంబర్లను సేకరిస్తున్నారు. సర్వే పూర్తయిన తర్వాత నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నారు. దాన్ని బట్టి కంపెనీల నుంచి టెండర్లను పిలిచి ఆయా గ్రామాల్లో ఉచితంగా సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయనున్నారు. నియోజకవర్గంలో దాని అనుబంధ గ్రామమైన సిరిపురంలో ఇప్పటికే సర్వే పూర్తి చేశారు. ఫ్రీ కరెంట్తో పాటు అదనపు ఆదాయం. లబ్దిదారుల ఇండ్లపై అందుబాటులో ఉన్న రూఫ్టప్ ఏరియాను బట్టి కిలో వాట్ నుంచి మూడు కిలోవాట్ల వరకు విద్యుత్ను ఉత్పత్తి చేసేలా ప్యానెల్స్ ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో కిట్పాట్ ప్యానెల్స్ ద్వారా రోజుకు నాలుగు యూనిట్ల విద్యుత్ జనరేట్ అవుతుంది. మూడు కిలోవాట్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే రోజుకు 12 యూనిట్ల చొప్పున నెలకు యావరేజీగా 360 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. కుటుంబ అవసరాలకు నెలకు 200 యూనిట్లు వాడుకున్నా మిగిలిన 160 యూనిట్లను గ్రిడ్ అనుసంధానించి ప్రభుత్వానికి అమ్ముకోవచ్చు. ఇందుకుగానూ యూనిట్కు రూ. 3.13 చొప్పున ప్రభుత్వమే చెల్లిస్తుంది. దీని వల్ల సదరు కుటుంబానికి ఏడాదికి రూ. 6 వేల వరకు ఆదాయం వస్తుందని అధికారులు చెబుతున్నారు. మీటర్లను గ్రిడ్ అనుసంధానించేందుకు అవసరమైన బైడైరెక్షనల్ మీటర్లను కూడా ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయనుంది. సోలార్ ప్యానెళ్లను ఐదేండ్ల గ్యారంటీపై రెడ్కో సరఫరా చేస్తుంది బోనకల్ మండలంలో మొత్తం 22 గ్రామాలు ఉండగా 14,375 ఇండ్లు, 2,894 మోటార్ పంప్ సెట్ కనెక్షన్లు ఉన్నాయి.

20 వేల ఫ్యామిలీలకు లబ్ధి..

మోడల్ సోలార్ విలేజ్ స్కీమ్ అమలుతో జిల్లాలో 20 వేల ఫ్యామిలీలకు లబ్ధి జరుగుతుంది. ఈ స్కీమ్ కోసం ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే చేస్తున్నారు. చనిపోయిన వారి పేర్ల మీద ఉన్న మీటర్ల నేమ్ ఛేంజ్ కూడా చేస్తున్నారు. ఈ స్కీమ్ కింద ఉచిత విద్యుత్తో పాటు ఫ్యామిలీలకు ఆదాయం కూడా అందనుంది.

వ్యాసరచనలో ఉత్తమ బహుమతులు అందుకున్న విద్యార్థినీలు విద్యార్థులు

- భవ్యశ్రీ ని అభినందించిన జిల్లా కలెక్టర్ జితిష్ పాటిల్

భద్రాచలం జనవరి 25 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :15 వజాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ , డ్రాయింగ్ , వ్యాసరచన పోటీలలో భాగంగా ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితిష్ పాటిల్ శనివారం బహుమతులు అందజేశారు. అందులో భాగంగా భద్రాచలం కొర్రాజుల గుట్ట నన్నపనేని పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని కంచర్లపల్లి భవ్యశ్రీ కి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డ్ అందించారు. ఓటు హక్కు ను వినియోగించుకోవాలని వ్యాసరచనలో జిల్లా స్థాయిలో గుర్తింపును దక్కించుకుంది. పౌరులు అందరూ నిష్పక్షపాతంగా ఎన్నికల్లో ఓటు వెయ్యాలని మతం , జాతి , కులం , వర్గం , బాషా బేధాలు లేకుండా ఎటువంటి వత్తిళ్లకు ప్రభావితం కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు హక్కు వలన ఉపయోగాలు తెలుపుతూ ప్రథమ బహుమతికి ఎన్నికైంది. నన్నపనేని పాఠశాల ఉపాధ్యాయులు బి. కృష్ణ , స్వర్ణాంజలి లతో పాటు సహచర ఉపాధ్యాయులు సహకరించారని విద్యార్థి భవ్యశ్రీ తెలిపింది. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చేతులమీదుగా బహుమతి అందుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

చేబ్రోలు ఆగ్రో ఏజెన్సీస్ వారిచే ముగ్గుల పోటీలు

బోనకల్, జనవరి 25. నిజం చెపుతాం: కేంద్ర ఎన్నికల సంఘం 75 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా రావినూతల హైస్కూల్ నందు, మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో బలా బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను, చేబ్రోలు ఆగ్రో ఏజెన్సీస్ అధినేత సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లులిమధిర నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లిచేబ్రోలు రమ. బహుమతులు, అందించారు. కార్యక్రమానికి హాజరైన చేబ్రోలు రమ మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య క్రతువు సజావుగా సాగేలా చూసే గురుతర బాధ్యతను కేంద్ర ఎన్నికల సంఘం మోస్తుంది అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలను అందుకుటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల విద్యాధికారి పుల్లయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ బి ఎల్ ఓ అవార్డు అందుకున్న చింతకుంట్ల రజిత...

- రజిత ఎంపిక పట్ల అంగన్వాడి టీచర్లు గ్రామస్తుల హర్షం

తుంగతుర్తి,జనవరి 25 నిజం చెపుతాంగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ చింతకుంట్ల రజిత చంద్రకళ నిబద్ధతతో విధులు నిర్వహించినందుకు గాను శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ చేతులమీదుగా ఉత్తమ బి ఎల్ ఓ అవార్డు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ నా సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన అధికారులకు, అందుకు సహకరించిన సిడిపిఓ కు,ప్రజలకు నా సహచర అంగన్వాడి టీచర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీనితో గొట్టిపర్తి గ్రామ ప్రజలు, వివిధ పార్టీ నాయకులు, మేధావులు హర్షం వ్యక్తం చేశారు

సుధాకర్ కుటుంబానికి 8000 వేలు ఆర్థిక సాయం అందజేత

తుంగతుర్తి జనవరి 25 నిజం చెపుతాం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం తుంగతుర్తి మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుడు తడకమల్ల సుధాకర్ ప్రమాదవశాత్తు బిల్డింగ్ మీద నుంచి పడి చనిపోవడం జరిగింది వారి దశ దినకర్మ రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 8000 అందించి కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కటకం సూరయ్య వీరబోయిన రాములు కటకం వెంకటేశ్వర్లు ముత్యాల వెంకటేశ్వర్లు కటకం కిష్టయ్య కటకం ఉప్పలయ్య కటకం శ్రీను పెద్దబోయిన అజయ్ వీరబోయిన గంగరాజు మాచర్ల అనిలు బొంకూర్ నాగయ్య బొంకూర్ రమేష్ బొంకు రవి మల్లెపాక సుమన్, బొంకూర్ జలంధర్ మల్లె పాక నాగరాజు బొంకూర్ రంజిత్ కొండగట్టు నవీన్ దంతాలపల్లి సుందర్ తడకమళ్ళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 250 మీటర్ల జాతీయ జెండాతో భారీ ప్రదర్శన

- నేటి మన గణతంత్ర సంబరం ఎందరో సమరయోధుల త్యాగ ఫలయట్రాఫిక్ ఎస్ఐ ఎస్ మధు ప్రసాద్

భద్రాచలం జనవరి 25(నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ,మరియు నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కొర్రాజుల గుట్ట) సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ జెండా యొక్క విశిష్టతను, దేశభక్తిని చాటుతూ 250 మీటర్ల పొడవు గల జాతీయ జెండాతో మహనీయుల త్యాగాలను స్మరిస్తూ భారత్ మాతాకీ జై , జై జవాన్ జై కిసాన్, దేశం దేశం వీరుల దేశం భారతదేశం అని నినాదాలు చేస్తూ దేశభక్తిని చాటుతూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ మధు ప్రసాద్.మాట్లాడుతూ,విద్యార్థులందరూ కూడా ఈ దేశ స్వాతంత్రం కోసం జాతిపిత మహాత్మా గాంధీ నెహ్రూ పటేల్ నేతాజీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి ఎంతోమంది మహానుభావుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర ఫలాలు అని అన్నారు. విద్యార్థులందరూ కూడా మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారందరి స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు.ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి , హై స్కూల్ హెచ్ఎం పి రామకృష్ణ లు మాట్లాడుతూ.ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం గణతంత్ర దినోత్సవం శనివారం విద్యార్థులలో ప్రజల్లో మన దేశభక్తిని చాటాలని మహనీయుల త్యాగాన్ని తెలియజేయాలని సంకల్పంతో ప్రతి సంవత్సరం జాతీయ జెండాతో పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు.విద్యార్థులందరూ కూడా మహనీయుల ఆదర్శ స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులకు ప్రజలకు ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

స్వామివారికి గోటితో వలసిన తలంబ్రాలు.. అందజేత

చర్ల, జనవరి 25 (నిజం న్యూస్) : దక్షణ అయోద్యగా పిలిచే భద్రాచలం శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో వినియోగించేందుకు గోటి తలంబ్రాలు వలిచే కార్యక్రమం శనివారం చర్లలోని శ్రీ సీతా రామచంద్ర లక్ష్మణ సమేత భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రారంభమయింది. ధర్మ జాగరణ సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహ ప్రముఖ్ మెండు సుబ్రహ్మణ్యం, ఆలయ అర్చకులు ప్రసన్న, చర్ల మండల హరికాలిక కార్యకర్త కూరపాటి వీర్రాజు ఆధ్వర్యంలో 40 మంది భక్తులు 11 కేజీల దాన్యంను గోటితో వలిచి స్వామివారికి తలంబ్రాలను తయారు చేయనున్నారు. ఈ క్రార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు శేశెట్టి సాంబయ్య ప్రారంబించి భక్తులకు దాన్యం అందచేసారు. భద్రాచలం శ్రీ సీతారాముల స్వామి వారి వద్ద పూజా కార్యక్రమం నిర్వహించిన పిదప బాద్యులు ఈ దాన్యం ను చర్లకు తీసుకు వచ్చారు. ఆయా ఆలయ కమిటీల ఆద్వర్యంలో భక్తులచే గోటి తలంబ్రాలను తయారు చేయనున్నట్లు బాద్యులు వెల్లడించారు. ఏప్రిల్ 6న జరగబోయే స్వామి వారి కళ్యాణం సందర్భంగా మార్చి 14 వ తేదీ వసంతోత్సవం రోజున గోటి తలంబ్రాలను చర్ల నుండి పాదయాత్రగా వంద మందికి పైగా భక్తులు భద్రాచలం చేరుకొని ఆలయ కార్యనిర్వాహన అదికారి రమాదేవికి అందచేయనున్నారు. శనివారం జరిగిన ప్రారంభ కార్యక్రమంలో పెద్దాడ ఆశాలత, పాశికంటి శ్రీదేవి, మచ్చా వీర్రాజు, దల్లి సత్యనారాయణ రెడ్డి, అయ్యంగిరి నాగేశ్వరరావు, గోరంట్ల వెంకటేశ్వరరావు, కేతన చక్రపాణి, నీలి శారద, కేతన మంగతాయారు, చింతూరి సరోజినీ పాల్గొన్నారు.

బాలికలపై లైంగిక దాడికి పాల్పడితే కఠిన శిక్షలు

- జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్

హుజూర్ నగర్ జనవరి 25 నిజం చెపుతాం న్యూస్ మైనర్ బాలికలపై లైంగిక దాడికి పాల్పడితే యావజ్జీవ కారాగార శిక్ష మరణశిక్ష లాంటి కఠినమైన శిక్షలు ఉన్నాయని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక మైనారిటీ గురుకుల పాఠశాల / కళాశాల యందు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టం ప్రకారం లింగ వివక్ష నేరమని, గర్భస్థ శిశువు మగ లేక ఆడ అని నిర్ధారించకూడదన్నారు. అటువంటి చర్యలకు పాల్పడిన వారు శిక్షార్హులన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం లింగ వివక్ష చూపకూడదు అన్నారు. గతంలో మహిళల పట్ల అనేక ఆంక్షలు ఉండేవని అక్షరాస్యత మూలంగా ఇప్పుడు అవి తగ్గటం సంతోషదాయకమన్నారు. ప్రతి పురుషుడు విజయం వెనక స్త్రీ హస్త ఉంటుందనేది అక్షర సత్యం అన్నారు. మహిళ ఓపికలో భూమాత తో సమానమని కొనియాడారు. బాలికల రక్షణ కొరకు బాల్య వివాహ నిరోధక చట్టం, వరకట్న వేదింపుల నిరోధక చట్టం, పోక్సో చట్టం లాంటి అనేక చట్టాలు అమలులో ఉన్నాయని వాటి ద్వారా బాలికలకు అనేకమైన హక్కులు ప్రయోజనాలు లభింప చేశారని ఆయన వివరించారు. సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఏ జి పి లు రేణుకా దేవి, సురేష్ కుమార్,న్యాయవాదులు ఎమ్మెస్ రాఘవరావు, రామలక్ష్మారెడ్డి, చనగాని యాదగిరి, నాగేష్ రాథోడరమణారెడ్డి, ఒట్టికూటి అంజయ్య, శంకర్, ప్రదీప్తి, సంధ్య, దీపిక, శ్రీను నాయక్, కళాశాల ప్రిన్సిపల్ రెహానా బేగం, చైల్డ్ వెల్ఫేర్ శాఖ నుండి సాయి, వంశీ తదితరులు బాలికలకు వివిధ చట్టాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయశాఖ సిబ్బంది, పాఠశాల కళాశాల ఉపాధ్యాయ అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

గ్రామసభల్లో గొడవలన్నీ ప్రతిపక్ష నాయకులు చేయించినవే

- నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుపడుతున్న బీఆర్ఎస్ బిజెపి పార్టీలు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను

తుంగతుర్తి జనవరి 25 నిజం చెపుతాంలబ్ధిదారుల ఎంపిక కోసం జరుగుతున్న గ్రామ సభలలో గొడవలు చేయిస్తున్నది ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను ఆగ్రహించారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ...పదేళ్ల తర్వాత గ్రామ సభలు జరుగుతుండటంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ పై కావాలని కొంతమంది ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ దుష్ప్రచారం చేస్తూ అలజడి సృష్టించడం తగదని హితవు పలికారు.అది కూడా బీఆర్ఎస్ వాళ్ళు ఉద్దేశపూర్వకంగా చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో దళిత బంధు లబ్ధిదారులంతా బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారిని ఆరోపించారు. మందుల సామెల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి 1300 కోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశారని, అది చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు చెప్పిన వాళ్ళకే పథకాలు వచ్చేవని, ఫామ్ హౌస్ లో, ఎమ్మెల్యేలు ఇండ్లలో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేసేవారిని విమర్శించారు.కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామ సభల్లోనే ప్రజల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా లబ్ధిదారులను గుర్తిస్తుంటే కావాలని బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఓట్లప్పుడే పథకాలు అరకొరగా ఇచ్చేవారన్నారు. కానీ ప్రజా అవసరాలు, ఆర్థిక వనరులను బట్టి పథకాలను అమలు చేస్తున్నారని వెల్లడించారు. పదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. అందుకే ఉద్దేశపూర్వకంగా బీఆర్ఎస్ గొడవలు చేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకుల మాయ మాటలు నమ్మి కొందరు ఆర్థిక, సామాజిక, రాజకీయ, కుల సమగ్ర ఇంటిటి సర్వేలో పాల్గొనలేదని.. ఇప్పుడు వాళ్ళకి పథకాలు రావనే ఆందోళన ఉందన్నారు. ఏ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా బి.ఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే పై, కాంగ్రెస్ పై అసత్య ఆరోపణలు మానుకోకుంటే ప్రజా క్షేత్రంలో తగిన గుణపాఠం చెప్తాం అని హెచ్చరించారు.

ప్రజలకు మెరుగైన పాలన అందించారు...

- ప్రజాసేవకు విరమణ ఉండదు
- పదవి లేకున్నా ప్రజలకు సేవలు అందించాలి
- కోదాడ మున్సిపల్ పాలకవర్గానికి ఘనంగా సన్మానం
- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.

కోదాడ, జనవరి 25 (నిజం చెపుతాం)పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో కోదాడ మున్సిపల్ పాలకవర్గం ముగుస్తున్న సందర్భంగా చైర్మన్ సామినేని ప్రమీల ఆధ్వర్యంలో వారిని శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పాలకవర్గం అన్ని విధాలుగా కృషి చేసిందని గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఎంతో కష్టపడి పనిచేశారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. కరోనా మహమ్మారి, ఇటీవల వచ్చిన వరదల్లో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం, పారిశుద్ధ్య కార్మికులు తమ శక్తి వంచన లేకుండా అన్ని విధాలుగా పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పట్టణ ప్రజల మన్ననాలను పొందారన్నారు. ప్రజాసేవకు విరమణ ఉండదు అని పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కమిషనర్ రమాదేవి పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

మున్సిపాలిటీ అభివృద్ధిలో కౌన్సిలర్ల పాత్ర కీలకం

హుజూర్ నగర్ జనవరి 25 నిజం చెపుతాం న్యూస్ మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రస్తుత కౌన్సిలర్ల పాత్ర కీలకమైనదని మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. శనివారం హుజూర్ నగర్ లోని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభకు ఆమె హాజరై మాట్లాడారు కౌన్సిలర్లు పదవీకాలం మొదలైన నాటి నుంచి ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని అన్ని వార్డుల్లో సమర్థవంతంగా గత పాలకవర్గం కంటే మెరుగ్గా పనులు చేశారని కొనియాడారు కౌన్సిలర్ గా తనకు పదవీకాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. అనంతరం కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కును లబ్ధిదారులకు అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి జనవరి 25(నిజం చెపుతాం) నిజాంపేట్ మండల పరిధిలోని బల్కంచెల్క తాండకి చెందిన జెంబ్లి బాయి గారి కళ్యాణ లక్ష్మి చెక్కును శనివారం లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు రమేష్ చౌహాన్,రధాకిషన్ సెట్, రఘుపతి రెడ్డి, ప్రవీణ్ గౌడ్, పండుగ కిష్టయ్య, సంగమేశ్వర్, శీను, తదితరులు నాయకులు పాల్గొన్నారు

గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలన. డీఎస్పీ ఎన్ లింగయ్య

నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 25 (నిజం న్యూస్) జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో 26 జనవరి గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను శనివారం డీఎస్పీ ఎన్ లింగయ్య పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే ప్రజలకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అవసరమైన నీరు, తదితర ఏర్పాట్లను ఏర్పాటు చేయాలని, సాయుధ పోలీస్ బలగాల పరేడ్ ను మరియు పరేడ్ గ్రౌండ్లో కలియ తిరుగుతూ బందోబస్తు ఏర్పాట్ల పై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ శివ శంకర్, ఆర్ఐ. నరసింహ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు...

గండిపేట్, జనవరి 25 (నిజం చెపుతాం): ప్రతి ఒక్కరు జాతీయ రోడ్డు భద్రత నియమాలతో పాటు ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిన అవసరం ఉన్నదని పశ్చిమ మండల రవాణా శాఖ అధికారి ఎంవిఐ సి. శ్రీనివాసరావు తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు పురస్కరించుకొని పశ్చిమ మండల రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారం లంగర్ హౌస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడపవద్దని పేర్కొన్నారు. చిన్నారులు వాహనాలు నడపకుండా 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వాహనాలు నడపాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్సు ఉంటేనే వాహనాలను నడపాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారించాలని అందుకోసం రోడ్డు నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని పేర్కొన్నారు. ఏఎంవిఐ లు కోటిరెడ్డి, అఖిల, సిబ్బంది బసంతరావు, నరేష్, షబానా అజీమ్, ముఖేష్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 25 (నిజం చెబుతాం) ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ రాజనీతిశాస్త్ర విభాగం, ఎన్ ఎస్ఎస్ మరియు ఓటర్ల అక్షరాస్యతా విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు అవగాహనా సదస్సు జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, ఉప్పల్ డిప్యూటీ ఎంఆర్ఓ ఎండి రఫియుద్దీన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యార్థులచేత వాలంటీర్ మనీష్ , విజయలక్ష్మి ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. రాజనీతి శాస్త్ర విభాగం పి.విజయ్ కుమార్, కళాశాల ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయ పరిచారు. ముఖ్య అతిథి ఉప్పల్ డిప్యూటీ ఎంఆర్ఓ రఫి మాట్లాడుతూ విద్యార్థులంతా ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని, దేనికీ ఆశపడకుండా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో కళ్యాణి, ఎండి సనా, గ్రీష్మ మరియు వక్తృత్వ పోటీలలో కావ్య, ఉదయ్ లు విజేతలుగా నిలువగా వారికి బహుమతులు, సర్టిఫికేట్ లు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్,డా. సిహెచ్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ కమిటీ సభ్యులు డా.ఎన్ రాజశ్రీ, డా. జి.తిరుపతయ్య, డా. ఎస్ యమున, డా.వి.శ్రీనివాసరావు, డా. ఆర్ చంద్రసాగర్, పి.వెంకటేశ్వర్లు, పి.ధనలక్ష్మి , డా.వి.చంద్రకళ, మమత, భాగ్యలత తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడా స్ఫూర్తితో రాణించాలి

- యువత క్రీడా స్ఫూర్తితో రాణించాలి ఎంపీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 25 (నిజం చెబుతాం)యువత క్రీడా స్ఫూర్తితో జీవితంలో అన్ని రంగాల్లోనూ రాణించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఏ క్రీడా పోటీలలో నైనా గెలుపు ఓటములు ఉంటాయన్నారు. ఎంత క్రీడాకారులు పోటీ పడిన విజయం సాధించేది ఒకరేనన్నారు. ఈ స్ఫూర్తితోనే క్రీడా పోటీల్లో పాల్గొంటూనే ఉంటారన్నారు.రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫిక్ ఆధ్వర్యంలో ఎంపీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు.రామంతాపూర్ చిన్న చెరువు ఏరియాలో శనివారం నిర్వహించిన టోర్నమెంట్ ను పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిది తౌఫిక్ మాజీ కార్పొరేటర్ సింగి రెడ్డి ధనపాల్ రెడ్డి,సుర్వి మురళి గౌడ్ జిమ్ సందీప్ ,ఆకారపు అరుణ్ , నామ్ రాజి రెడ్డి,వల్లపు శ్రీకాంత్ యాదవ్,బుక్కా సురేష్, గరిక సుధాకర్ ,జలీల్ పశ,లుకాస్,పుస సత్తి అన్న ,ఉదయ్ భాస్కర్ గంగా పుత్ర ,సత్తన్న,సందీప్, భాస్కర్, ఆదినారాయణ గౌడ షకీల్ నజీర్ బాబా బుల్లెట్ అశోక్, సంధ్యా రాణి, గాయత్రి, , సతీష్, శగా శ్రీధర్ నాని సూరి మధు సాయి అరుణ్ సాయి,నాగమల్లయ్య, పెంటయ్య,జంగా రెడ్డి,తదితరులు పలుగొన్నారు.

ఓటు హక్కువినియోగించుకోవడం మన హక్కు

- తాసిల్దార్ వినయ్ సాగర్...

మాడ్గుల జనవరి 25 (నిజం చెపుతాం):రాజ్యాంగం కల్పించిన ఓటును నమోదు చేసుకోవడం మన విధి అని ఎన్నికలలో నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవడం మన హక్కు అని దీనిని దుర్వినియోగం చేయొద్దని తహసిల్దార్ వినయ్ సాగర్ అన్నారు.శనివారం మండల కేంద్రమైన మాడ్గులలో జాతీయ ఓటు హక్కు దినోత్సవం సందర్భంగా విద్యార్థులు యువకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసిల్దార్ వినయ్ సాగర్ మాట్లాడుతు ఓటు హక్కును వినియోగించుకోడం మన హక్కు అని గ్రామాలలో ప్రచారం నిర్వహించడం యువత బాధ్యతగా తీసుకోవాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాలలో జాతీయ ఓటు హక్కు దినోత్సవం పై ర్యాలీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు,యువజన సంఘాల నాయకులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పౌర సమాజం ప్రశ్నించే స్వభావం అలవరచుకోవాలి

-ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి

హైదరాబాద్ :పౌరసమాజం ప్రశ్నించే స్వభావాన్ని అలవర్చుకుంటేనే ప్రజాస్వామ్యం నిలకడగా నిలవగలుగుతుందని, ప్రతి పౌరుడు తన ఓటు విలువను గుర్తించి, దానిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని అన్నారు ప్రముఖ జర్నలిస్ట్ పాశం యాదగిరి. ఓటర్ల దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ సిటీ కాలేజి సోషల్ సైన్సెస్ విభాగాలు నిర్వహించిన సదస్సులో అతిథిగా పాల్గొన్నారు. ప్రజల ఉమ్మడి చైతన్యంతో ఏ సమస్యనైనా సమర్థంగా ఎదుర్కోవచ్చునని ఆయన అన్నారు.ప్రజాస్వామ్యానికి మూలాధారాలైన నాలుగు స్తంభాలు – చట్టసభ, న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక రంగం, మరియు మీడియా.

ఇవి పటిష్టంగా ఉండాలని,రాజ్యాంగం సక్రమంగా అమలవుతుందా లేదా గమనించి ఒక దేశ పాలనా వ్యవస్థను అంచనా వేయవచ్చునన్నారు.విద్యార్థులు ఏమిటి, ఎందుకు, ఎక్కడ, ఎప్పుడు, ఎవరు, ఎలా అనే ప్రశ్నలను అలవాటు చేసుకుంటే వారి ఆలోచనా శక్తిని పెంచి, సత్యాన్ని సత్యంగా చెప్పే ధైర్యాన్ని ఇస్తాయని అన్నారుప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం అంతరించిపోతూ, క్రిప్టోక్రసీ (మరుగుజ్జు ప్రభుత్వాలు) పెరుగుతున్న పరిస్థితిని మరిచిపోవద్దని, అలాంటి పరిస్థితిని ఎదుర్కొనే సత్తా పౌరుల చేతుల్లోనే ఉందన్నారు.సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.బాల భాస్కర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్యానికి ప్రాణాధారం కనుక ఓటర్ల దినోత్సవం రోజున ప్రతిజ్ఞ చేయటమే కాక ప్రజాస్వామ్యాన్ని కాపాడి, సమాజ చైతన్యాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరు ఓటును వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో డా.భాస్కర్ డా.శంకర్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శాంతి, డా.యాదయ్య, లతా రాణి, డా.కోయి కోటేశ్వర రావు, డా.నీరజ మరియు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేద ప్రజలకు కొండంత అండ

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...

మాడ్గుల జనవరి 25(నిజం చెపుతాం): ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఆపద సమయంలో కార్పొరేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకోవడానికి కొండంత అండగా ఉపయోగపడుతుంని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామానికి చెందిన మెట్టు యాదయ్యకు 28 వేల రూపాయలు,జంగయ్య తండ్రి రామయ్య 13వేల500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్టు గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు వడ్డేపల్లి నవీన్ గౌడ్ చెప్పారు.ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి, అమన గల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్,మాడ్గుల తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, శేఖర్, రమేష్, కిరణ్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఇర్విన్ విద్యార్థి

మాడ్గుల జనవరి25 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆకుతోట స్నోహిత్ 15 జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ పాత్ర అనే అంశంపై వ్యాచారచన పోటీలు నిర్వహించగా ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆకుతోట స్నోహిత్ పాల్గొని ద్వితీయ బహుమతి సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వతాలు చెప్పారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశపు హాలులో నిర్వహించిన సమావేశానికి కలెక్టర్ నారాయణరెడ్డి పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో విద్యార్థుల పాత్ర,యువ ఓటర్ల పాత్ర ముఖ్యమైందని ఓటు నమోదు చేసుకోవడమే కాదు వినియోగించుకోవడం కూడా చాలా ముఖ్యమని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సేవ దృక్పథం ఉన్న నాయకుడిని ఎన్నుకోవడంలో ఓటు హక్కును మించిన ఆయుధం లేదని ఆయన విద్యార్థులకు సూచించారు.

పైలట్ ప్రాజెక్టు కింద సుద్దపల్లి గ్రామం ఎంపిక

- మండల అభివృద్ధి అధికారి పద్మావతి..

మాడ్గుల జనవరి 25 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు మండల అభివృద్ధి అధికారి పద్మావతి తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,రేషన్ కార్డులు ఈ నాలుగు పథకాలకు గ్రామంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఒకే విడతలో అందజేయనున్నట్లు మండల అభివృద్ధి అధికారి పద్మావతి చెప్పారు.గ్రామంలో అర్హులైన లబ్ధిదారులందరికీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం లబ్ధిదారులకు గ్రామంలో ప్రోసిడింగ్ కాపీలను అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద సుద్దపల్లి గ్రామాన్ని ఎంపిక చేయడంతో మాజీ సర్పంచ్ గ్యార నరసింహ వీరితో పాటు గ్రామస్తులందరు హర్ష వ్యక్తం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినట్టు మాజీ సర్పంచ్ నరసింహ చెప్పారు.

పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ను కలిసిన హైదరాబాద్ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సంతోష్ గౌడ్...

గండిపేట్, జనవరి 25 (నిజం చెపుతాం): పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా హైదరాబాద్ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సంతోష్ కుమార్ గౌడ్ శనివారం కలిశారు. గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో జీవో ప్రకారం చోటు కల్పించలేదని పిసిసి దృష్టికి తీసుకువెళ్లారు. అంతేకాకుండా మహిళలకు ఎస్సీ, ఎస్టీలకు అవకాశం కల్పించలేదని సంతోష్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా పిసిసి హామీ ఇస్తూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని పిసిసి మహేష్ కుమార్ గౌడ్ తెలిపినట్లు సంతోష్ గౌడ్ తెలిపారు.